ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -215 | పేజీలు - 12 | వెల - 03/- | శుక్రవారం14 నవంబర్ 2025

# విశాఖ సదస్సుకు ముందే భారీగా ఒప్పందాలు

## వేగమే వేదంగా పనిచేస్తున్నాం: సీఎం చంద్రబాబు

- ఒక్కరోజే రూ.3.65 లక్షల కోట్లకు పైగా విలువైన 35 ఎంఓయూలు
- గత ప్రభుత్వ హయాంలో వెళ్లిపోయిన కంపెనీల పునరాగమనం
- పెట్టుబడుల ఆకర్షణలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతామన్న సీఎం చంద్రబాబు
- ఒక్కరోజులో 15కి పైగా సమావేశాలకు హాజరైన చంద్రబాబు
- రెన్యూ పవర్ రూ. 82 వేల కోట్లు పెట్టుబడులు




విశాఖపట్నం,**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడంలో కూటమి ప్రభుత్వం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. విశాఖలో పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు ప్రారంభం కావడానికి ఒక రోజు ముందే రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది. ఈ క్రమంలో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు 15కు పైగా సమావేశాల్లో పాల్గొని, సుడిగాలి పర్యటన చేశారు. తైవాన్, ఇటలీ రాయబారులతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "పెట్టుబడుల సదస్సుకు ముందే ఈ స్థాయిలో స్పందన రావడం సంతోషకరం. పెట్టుబడులు పెట్టేందుకు



మిగతా 2లో.



# ఆపరేషన్ అరణ్య

## భూ ఆక్రమణ వ్యవహారం... పెద్దిరెడ్డి ఫ్యామిలీపై కేసు



- మంగళంపేట అటవీ భూముల ఆక్రమణ వాస్తవమేనన్న పీసీసీఎఫ్
- ఏ1గా ఎంపీ మిథున్ రెడ్డి, కుటుంబ సభ్యులపై కేసు నమోదు
- ఆక్రమణకు గురైన 32.63 ఎకరాల అటవీ భూమి స్వాధీనం
- రూ.1.26 కోట్ల విలువైన అటవీ సంపదకు నష్టం వాటిల్లినట్టు వెల్లడి
- భూ కబ్జాలపై విచారణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు
- అటవీ భూముల వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టాలని మంత్రి పవన్ ఆదేశం

చిత్తూరు**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మంగళంపేట అటవీ భూముల ఆక్రమణ వ్యవహారంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేసినట్లు రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్) పి.వి. చలపతిరావు సంచలన ప్రకటన చేశారు. ఈ కేసులో ఏ1గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఏ2గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో

మిగతా 2లో.

# ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా

## నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు
## -మరోమారు నితీశ్ సిఎం అయ్యేనా


పాట్నా,**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బిహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. సీఎం నితీశ్ కుమార్ తన అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేదా? అనేది నేటితో తేలిపోతుంది. ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం మళ్లీ ఎన్‌డిఎ గెలుస్తుందని ప్రకటించారు. అయితే దీనిని తేజస్వియాదవ్ కొట్టి పారేశారు. **మిగతాది 2లో...**



# మరో డాక్టర్ అరెస్ట్!

## ఎర్రకోట పేలుడు కేసులో కాన్పూర్‌లో డాక్టర్ ఆరిఫ్ అరెస్ట్

- గతంలో పట్టుబడిన మహిళా డాక్టర్ షాహీన్‌తో నిరంతర సంప్రదింపులు
- షాహీన్ ఫోన్ రికార్డుల ఆధారంగా ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్న ఏజెన్సీలు
- ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌తో ఈ పేలుడుకు సంబంధాలపై ఆరా
- పేలుడు జరిగిన రోజు నుంచి మరో కశ్మీరీ డాక్టర్ అదృశ్యం



2లో.

# పెట్టుబడుల భద్రతకు ప్రభుత్వం హామీ

## పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

## హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు

- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




న్యూఢిలీ**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. **మిగతాది 2లో...**

## విదేశీ ఉద్యోగుల కోసం కేంద్రం

# కొత్త మొబిలిటీ బిల్లు

- భారత నిపుణులకు మెరుగైన అవకాశాలు, భద్రత కల్పించడం లక్ష్యం
- 1983 నాటి వలస చట్టం స్థానంలో నూతన నిబంధనలు
- వలసల స్థానంలో నైపుణ్యాలను ఎగుమతి చేసే సరికొత్త వ్యూహం
- అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికుల కొరతే భారత్‌కు అవకాశం
- యూకేతో ఒప్పందం వల్ల భారత కంపెనీలకు ఏటా రూ.4,000 కోట్ల ఆదా

న్యూఢిల్లీ**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
విదేశాల్లో పనిచేస్తున్న, పనిచేయడానికి వెళుతున్న భారతీయ కార్మికులు, నిపుణుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో వలసలపై వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో, భారత ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు, భద్రత కల్పించడంతో పాటు, వారు తమ ఉద్యోగ కాలం ముగిశాక తిరిగి స్వదేశానికి వచ్చేలా ప్రోత్సహించేందుకు 'ఓవర్సీస్ మొబిలిటీ (ఫెసిలిటేషన్ అండ్ వెల్ఫేర్) బిల్లు, 2025'ను ప్రతిపాదించింది. **2లో...**



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# విశాఖ సదస్సుకు ముందే భారీగా ఒప్పందాలు

ముందుకు వచ్చిన ప్రతి పారిశ్రామికవేత్తకు ధన్యవాదాలు. రాష్ట్రాన్ని పెట్టుబడుల్లో నంబర్ 1 స్థానంలో నిలపడమే మా ధ్యేయం. వేగమే వేదంగా పనిచేస్తున్నాం” అని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరిస్తూ, “ఏపీకి వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు, మెరుగైన రోడ్డు, రైలు కనెక్టివిటీ ఉన్నాయి. దీంతో ఏపీ లాజిస్టిక్స్ రంగానికి కేంద్రంగా మారుతుంది. గ్రీన్ ఎనర్జీ, హార్టికల్చర్, ఆక్వా కల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో అపార అవకాశాలున్నాయి. ఆలోచనలతో వచ్చేవారికి అన్ని విధాలా అండగా ఉంటాం. ‘ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త’ నినాదంతో ముందుకెళుతున్నాం. ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ విధానంతో అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండదు” అని చంద్రబాబు పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు.

### గత ప్రభుత్వంలో వెళ్లిన కంపెనీలు వెనక్కి

గత ప్రభుత్వ విధానాలు నచ్చక రాష్ట్రం విడిచి వెళ్లిన రెన్యూ పవర్ వంటి పలు ప్రముఖ సంస్థలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం విశేషం. కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న పారిశ్రామిక అనుకూల వాతావరణానికి ఇది నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. రెండు రోజుల సదస్సులో మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తుండగా, తొలిరోజే మూడో వంతుకు పైగా లక్ష్యం నెరవేరడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇదే కార్యక్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల కోసం బాలాజీ యాక్షన్ బిల్డ్‌వేర్ సంస్థ రూ.1 కోటి విరాళం చెక్కును ముఖ్యమంత్రికి అందజేసింది.

### రెన్యూ పవర్ రూ. 82 వేల కోట్లు పెట్టుబడులు

భాగస్వామ్య సదస్సు కంటే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకుంటోంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి. మంత్రి లోకేష్ ప్రకటించినట్లు ఇంధన రంగంలో రీన్యూ పవర్ సంస్థ భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా విశాఖలో ఏపీ ప్రభుత్వంతో రీన్యూ పవర్ గురువారం ఒప్పందం చేసుకుంది. రూ. 82 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రీన్యూ పవర్ సంస్థ ఎంఓయూలు కుదుర్చుకుంది. ఈడీబీతో రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలను రీన్యూ పవర్ సంస్థ ప్రతినిధులు



కుదుర్చుకున్నారు. ఇవి కాకుండా గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు రీన్యూ పవర్ ముందుకు వచ్చింది. పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో రీన్యూ పవర్ సంస్థ పెట్టుబడులు పెడుతోంది. ఒప్పందంలో భాగంగా 6 జీడబ్ల్యూ పీవీ ఇంగోట్-వేఫర్ ఎ÷-లాంట్, 2 జీడబ్ల్యూ పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సౌకర్యం, విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి వాటిల్లో 5 జీడబ్ల్యూ హైబ్రిడ్ ప్రాజెక్టులను రీన్యూ పవర్ ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధికి అవకాశం లభించనుంది. ఇప్పటికే దేశంలోని అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక శక్తి ప్రాజెక్టును అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రీన్యూ పవర్ అంగీకారం తెలిపింది. గత ప్రభుత్వంలో రాష్ట్రం వీడి వెళ్లిన కంపెనీలు తిరిగి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని మంత్రి లోకేష్ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. లోకేష్ ట్వీట్ చేసిన ప్రకటనపై విశాఖలో సీఐఐ సమ్మిట్‌కు ముందు రీన్యూ పవర్‌తో రాష్ట్ర ప్రభుత్వానికి ఒప్పందం కుదిరింది.

### 2047కి ప్రపంచంలోనే అగ్రస్థానంలో భారతదేశం

:విశాఖను మోస్ట్ లివబుల్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని.. ప్రధాని మోదీ కూడా ఏపీ అభివృద్ధికి సహకరిస్తున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 2038 నాటికి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందన్నారు. భారతదేశం 2047కి ప్రపంచంలోనే అగ్రస్థానంలోకి రావటాన్ని ఎవరూ ఆపలేరని కూడా చంద్రబాబు తెలిపారు. ÷ూష్ట్ర అభివృద్ధి కోసమే ఓ విజన్ తయారు చేసుకుని అమలు చేస్తున్నామని, దేశంలోని నాలుగు నగరాలకు విజన్ తయారు చేయాలని కేంద్రం నిర్దేశించిందని చంద్రబాబు చెప్పారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. ముంబై, వారణాసి, సూరత్, విశాఖల అభివృద్ధికి ఈ సరికొత్త విజన్ అమలు చేయాలని కేంద్రం నిర్ణయించిందని చంద్రబాబు అన్నారు.అక్షర క్రమంలో, అభివృద్ధి పోటీలో ఏపీనే ఎప్పుడూ ముందుంటుందని చంద్రబాబు ఈ సందర్భంగా అన్నారు. ’సాగర తీరాన ఉన్న విశాఖ నగరం దేశంలోనే అత్యంత సుందరమైన ప్రాంతం. గత పాలకులు రాష్ట్రాన్ని.. దాని అభివృద్ధిని సర్వనాశనం చేశారు. అందుకే కూటమిగా ప్రజల మద్దతుతో పునర్నిర్మాణం చేస్తున్నాం. రూ.2.66 లక్షల కోట్ల ఎంఓయూలు సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కంటే ముందే చేశాం. 17 నెలల్లోనే రాష్ట్రానికి 20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నాం.’ అని చంద్రబాబు అన్నారు. ’గూగుల్ డేటా సెంటర్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో వస్తోంది. అనకాపల్లిలో దాదాపు రూ.1 లక్ష కోట్లతో స్టీల్ ఎ÷-లాంట్ రాబోతోంది. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా ఏపీని నిర్దేశిరచే ఓ మోడల్. ఈ ఎకనామిక్ రీజన్ సీఈఓ గా.. ఇండస్ట్రీ సెక్రెటరీ యువరాజు వ్యవహరిస్తారు. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి చైర్మన్ హోదాలో నేనే స్వయంగా అభివృద్ధిని పర్యవేక్షిస్తాను.’ అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో రూ. 2.66 లక్షల కోట్ల ఎంఓయూలు సీఐఐ భాగస్వామ్య సదస్సు కంటే ముందే చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా.. ఏపీని నిర్దేశిరచే ఓ మోడల్ కానుందన్నారు.విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి , నీతిఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు. 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నామని పేర్కొన్నారు. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విశాఖపట్నం ఇండస్ట్రియల్ రీజియన్ మాస్టర్ ఎ÷-లాన్- 2040కు రూపకల్పన చేశామని, తూర్పుతీరంలో వీఈఆర్ దేశ ఆర్థిక ప్రగతికి గేట్వేగా పనిచేస్తుందని తేల్చిచెప్పారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి చైర్మన్ హోదాలో తానే స్వయంగా నెలకోసారి అభివృద్ధిని సమీక్షిస్తానని తెలిపారు.

# పెట్టుబడుల భద్రతకు ప్రభుత్వం హామీ

(మొదటి పేజి తరువాయి)

ఢిల్లీలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# విదేశీ ఉద్యోగుల కోసం కేంద్రం కొత్త మొబిలిటీ బిల్లు

(మొదటి పేజి తరువాయి)

ప్రముఖ అంతర్జాతీయ పత్రిక ‘ది డిప్లొమాట్’ కథనం ప్రకారం, ఈ కొత్త బిల్లు కేవలం వలస విధానంలో మార్పు కాదు, ఆర్థిక దౌత్యంలో కార్మిక శక్తిని ఒక మూలస్తంభంగా మార్చే ప్రయత్నం. ఇప్పటివరకు అమల్లో ఉన్న 1983 నాటి పాత వలస చట్టం స్థానంలో ఈ కొత్త బిల్లు సమగ్రమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురానుంది. ఇది కేవలం విదేశీ ఉపాధిని సులభతరం చేయడమే కాకుండా, ఉద్యోగులు సురక్షితంగా తిరిగి రావడం, స్వదేశంలో వారి పునరేకీకరణకు కూడా భరోసా ఇస్తుంది.ఈ బిల్లు ద్వారా భారత ప్రభుత్వం తన కార్మికుల వలసలను కేవలం ప్రేక్షకపాత్రకే పరిమితం చేయకుండా, వారి ఉద్యోగ నిబంధనలపై ఇతర దేశాలతో చురుగ్గా చర్చలు జరుపుతోంది. 2014 నుంచి భారత కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే యూరప్, ఆసియా, గల్ఫ్ ప్రాంతాల్లోని దాదాపు 20 దేశాలతో కార్మిక మొబిలిటీ ఒప్పందాలు కుదుర్చుకుంది. “అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గి కార్మికుల కొరత ఏర్పడుతుంటే, భారత్ వంటి దేశాల్లో స్థిరమైన జనాభా ఉన్నా ఉద్యోగాల కొరత ఉంది. ఈ సమస్యకు శాశ్వత వలసలు పరిష్కారం కాదు, ఎందుకంటే దీనివల్ల రాజకీయ వ్యతిరేకత వస్తోంది. అందుకే, భారత్ తన నైపుణ్యాలను ఒక నిర్ణీత కాలపరిమితితో ఎగుమతి చేసే మార్గాన్ని ఎంచుకుంది” అని ఆ కథనం విశ్లేషించింది.

భారత్ అతిపెద్ద ఆస్తి 25 ఏళ్లలోపు వయసున్న 60 కోట్లకు పైగా యువత కాగా, అభివృద్ధి చెందిన దేశాలు తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటున్నాయి. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ అధ్యయనం ప్రకారం, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 4.5 నుంచి 5 కోట్ల మంది కార్మికుల కొరత ఏర్పడనుంది. ఈ నేపథ్యంలో జర్మనీ, జపాన్ వంటి దేశాలు భారతీయ కార్మికుల కోసం చురుగ్గా ప్రయత్నిస్తున్నాయి.ఇప్పటికే భారత్ కుదుర్చుకుంటున్న ఒప్పందాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఉదాహరణకు, భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (%జజుూూ%) ప్రకారం, యూకేలో తాత్కాలికంగా పనిచేస్తున్న భారతీయ ఉద్యోగులు అక్కడి సామాజిక భద్రతా చందాలు చెల్లించకుండా మూడేళ్లపాటు మినహాయింపు పొందారు. దీనివల్ల భారత కంపెనీలకు ఏటా సుమారు రూ.4,000 కోట్ల ఆదా అవుతుందని అంచనా.ప్రతిపాదిత కొత్త బిల్లు వివిధ దేశాల ప్రభుత్వాల మధ్య సమన్వయం పెంచడానికి, అంతర్జాతీయ వలస ఒప్పందాలను పర్యవేక్షించడానికి, డేటా ఆధారిత విధానాలను రూపొందించడానికి దోహదపడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా, విదేశాలకు వెళ్లే భారతీయుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కులను కాపాడటానికి అవసరమైన వ్యవస్థలను ఇది బలోపేతం చేయనుంది.

# ఢిల్లీ పేలుడు కేసులో మరో డాక్టర్ అరెస్ట్!

(మొదటి పేజి తరువాయి)


దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు కేసు విచారణలో కీలక పురోగతి చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో కాన్పూర్‌లోని కార్డియాలజీ ఇనిస్టిట్యూట్ నుంచి డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో గత వారం అరెస్టయిన లక్నోకు చెందిన మహిళా డాక్టర్ షాహీన్‌తో ఆరిఫ్ నిరంతరం టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.విచారణ వర్గాల సమాచారం ప్రకారం, డాక్టర్ షాహీన్ ఫోన్ రికార్డులను పరిశీలించినప్పుడు ఆరిఫ్ పేరు వెలుగులోకి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్‌కు చెందిన ఆరిఫ్ నీట్-ఎస్ఎస్ 2024 బ్యాచ్ విద్యార్థి. ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీలో అతను విద్యనభ్యసించినట్లు తెలిసింది.గత వారం అరెస్టయిన డాక్టర్ షాహీన్ షాహిద్.. ఎర్రకోట పేలుడు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు మధ్య కీలక వ్యక్తిగా, ప్రధాన అనుసంధానకర్తగా ఉన్నట్లు ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. జైష్-ఎ-మహమ్మద్ (జేఈఎం), అన్సార్ గజ్వత్-ఉల్-హింద్ (ఏజీయూహెచ్) అనే రెండు ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న ఫరీదాబాద్ మాడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామంలో అద్దెకు తీసుకున్న ప్రాంగణంలో భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకుని, డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనాయ్‌ను అధికారులు అరెస్ట్ చేశారు.మరోవైపు, కశ్మీర్‌కు చెందిన మరో డాక్టర్ నిసార్-ఉల్-హసన్ పేలుడు జరిగిన రోజు నుంచి కనిపించకుండా పోయాడు. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం అతడిని ఉద్యోగం నుంచి తొలగించగా, ఆ తర్వాత అల్-ఫలా యూనివర్సిటీ అతడిని నియమించుకుంది.

# ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా

(మొదటి పేజి తరువాయి)

సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా చేసి రికార్డు నెలకొల్పిన నితీశ్ కుమార్ ఈసారి గెలిస్తే సరికొత్త చరిత్ర సృష్టించిన వారవుతారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల సంఘం ఇటీవల తెలిపింది. కౌంటింగ్ సెంటర్లలో రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. మొదటి భద్రతా వలయంలో కేంద్ర పారామిలిటరీ దళాలు, ఆ తరువాత రాష్ట్ర పోలీసు బలగాలతో పహారాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. 24/7 సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని వెల్లడించింది. ఇక ఓట్లు భద్రపరిచిన ప్రతి స్ట్రాంగ్ రూమ్ క్యాంపస్ వద్ద జిల్లా సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఓ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు స్టాం÷-రగ్ రూమ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ భారీ స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఓటింగ్ నిర్వహించగా రికార్డు స్థాయిలో 67.13 శాతం మేర పోలింగ్ జరిగింది. దీంతో, ప్రజాతీర్పుపై ఉత్కంఠ పతాకస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నేత తేజస్వీ యాదవ్ మాత్రం ఈ అంచనాలను కొట్టిపారేశారు. తమ కూటమి మంచి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.సీఎం నితీశ్ సారథ్యంలోని జేడీ(యూ), బీజేపీతో సహా ఎన్డీయే (ఔఆం) కూటమిలోని ఐదు పార్టీలు బరిలో నిలిచాయి. జేడీ(యూ), బీజేపీలు 101 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఇక ఆర్‌జేడీ, కాంగ్రెస్, సీపీఐ(ఎమ్ఎల్) లిబరేషన్, ఇతర లెఫ్ట్ పార్టీలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీలు మహాగఠ్‌బంధన్‌గా (మహాకూటమి) ఏర్పడి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి.

# ఆపరేషన్ అరణ్య




పాటు వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఆక్రమణకు గురైన 32.63 ఎకరాల అటవీ భూమిని ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని, ఈ వ్యవహారంలో చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

మంగళంపేట అటవీ ప్రాంతంలో భూ ఆక్రమణలు జరిగిన మాట వాస్తవమేనని అంగీకరించారు. 1968 గెజిట్ ప్రకారం ఈ ప్రాంతంలో 75.74 ఎకరాలకు పట్టాలు ఉన్నప్పటికీ, దానికి ఆనుకుని ఉన్న 32.63 ఎకరాల అటవీ భూమిని చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ ఆక్రమణపై భారత న్యాయ సంహిత ఏపీ అటవీ చట్టం 1967లోని పలు కీలక సెక్షన్ల కింద కేసు నమోదు చేశామన్నారు. ప్రిలిమినరీ అఫెన్స్ రిపోర్ట్ (పీవోఆర్) ఆధారంగా చార్జిషీట్ దాఖలు చేసి, కోర్టుకు వివరాలు సమర్పించామని వివరించారు. ఈ కేసులో ఏ3గా పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, ఏ4గా పెద్దిరెడ్డి ఇందిరమ్మ పేర్లను చేర్చినట్లు పేర్కొన్నారు.ఆక్రమించుకున్న భూమికి చుట్టూ కంచె వేసి, అందులో ఉద్యాన పంటలు సాగు చేస్తూ అక్రమంగా ఆదాయం పొందారని చలపతిరావు తెలిపారు. అంతేకాకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా బోర్ వెల్ తవ్వి, అటవీ వనరులను తీవ్రంగా దుర్వినియోగం చేశారన్నారు. ఈ చర్యల వల్ల ప్రభుత్వానికి దాదాపు రూ.1.26 కోట్ల విలువైన అటవీ సంపదకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. ఆక్రమిత 32.63 ఎకరాలకు సంబంధించి చట్టబద్ధమైన పత్రాలను సమర్పించడంలో వారు విఫలమయ్యారని, పీవోఆర్ నెం.3/2025 ప్రకారం నిందితులకు నోటీసులు జారీ చేశామని వెల్లడించారు.అటవీ భూములను ఆక్రమించిన వారు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వారికి సహకరించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పీసీసీఎఫ్ హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ భూముల అన్యాక్రాంతంపై విచారణ జరిపేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామన్నారు.డిప్యూటీ సీఎం, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అటవీ భూముల వివరాలను పూర్తిస్థాయిలో సర్వే చేసి, ప్రజలకు అందుబాటులో ఉండేలా వెబ్ సైట్లో ఉంచుతామని చలపతిరావు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా పారదర్శకతను పెంచి, భవిష్యత్తులో ఆక్రమణలకు తావు లేకుండా చూస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పెద్దిరెడ్డి భూ అక్రమణలు నిజమే

### త్వరలోనే దానిని స్వాధీనం చేసుకుంటాం

### అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చలపతిరావు



అమరావతి,**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** మాజీమంత్రి పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూముల కబ్జా నిజమేనని అటవీశాఖ నిర్ధారించింది. దానిని స్వాధీనం చేసుకుంటామని తెలిపింది. ఏపీలో పలుచోట్ల అటవీ భూములను అన్యాక్రాంతం చేశారని అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చలపతిరావు అన్నారు. ఆక్రమణలు గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు కమిటీలు వేసినట్లు చెప్పారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల కబ్జాపై గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. చిత్తూరు జిల్లా మంగళంపేటలో 32.63 ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు కమిటీ నిర్ధరించిందని చెప్పారు. ఆ భూమిని స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని రిట్ పిటిషన్లపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయని, ఎక్కడ ఆక్రమణలు ఉన్నా స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. అక్రమార్కులను ప్రోత్సహించిన అధికారులపైనా చర్యలు తప్పవన్నారు. పెద్దిరెడ్డి కుటుంబసభ్యుల అధీనంలో అటవీ భూములున్నాయి. ఆయన పేరిట 15 ఎకరాలు, ఇందిరమ్మ పేరిట 10.8 ఎకరాలు, మిథున్‌రెడ్డి పేరుతో 21 ఎకరాలు, పి.ఇందిరమ్మ పేరిట 9.8 ఎకరాలు ఉన్నాయి. పెద్దిరెడ్డి కుటుంబ సభ్యుల పేర్లతో 74 ఎకరాల వరకు ఉన్నాయి. ఈ భూములకు ఆనుకొని ఉన్న 32.63 ఎకరాల అటవీ భూములను పెద్దిరెడ్డి కుటుంబం ఆక్రమించుకుంది. అటవీ భూముల్లో మామిడి, ఉద్యాన పంటలు సాగు చేశారు. అటవీ భూముల్లో పంటలను పూర్తిగా తొలగించాం. ఆక్రమణదారులపై కేసులు నమోదు చేశాం, కోర్టులో విచారణ జరుగుతోంది. అటవీ భూముల వివరాలు వెబ్‌ల్యాండ్‌లో పెట్టాలని డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. సర్వే పూర్తి చేసి స్థలాల వివరాలతో వెబ్ ల్యాండ్‌లో పెడతాం. అటవీ భూముల ఆక్రమణపై కమిటీ నిర్ధరించింది. ఇతర అనుమతులపై రెవెన్యూశాఖ విచారణ జరుపుతోందని తెలిపారు.

# కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌లో విస్తృత తనిఖీలు

**ఢిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు -కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 13)**
ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో, జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా కర్నూలు పట్టణంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం కర్నూలు ఆర్‌టీసీ బస్టాండ్ పరిసరాల్లో ఈ తనిఖీలు జరిగాయి.కర్నూలు డీఎస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్ నేతృత్వంలో పట్టణ సీఐలు నాగరాజారావు, మన్సురుద్దీన్, నాల్గవ పట్టణ ఎస్సై శ్రీనివాసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు పాల్గొన్నారు.నెలల తరబడి పార్కింగ్‌లో ఉన్న బైక్‌లు, కార్లు, పార్సిల్ కార్యాలయాలు, లగేజీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు.అనుమానిత వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన సందర్భంలో వెంటనే డయల్ 112 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలకు కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ సూచించారు.

# ప్రజా సమస్యలు.. వేగవంతమైన పరిష్కారం

**హెల్ప్ డెస్క్ అద్భుత ఫలితాలు 148 ఫిర్యాదుల్లో 94 పరిష్కారం**
**నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్**
**ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు సేవలు**
**మేనేజర్ యన్. చిన్నరాముడు పర్యవేక్షణలో ముగ్గురు సిబ్బంది సమర్థవంతంగా విధులు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 13)**
నగర ప్రజలు ఎదుర్కొంటున్న సూక్ష్మ సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా నగరపాలక సంస్థ కృషి చేస్తోందని కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు.ఇటీవల పునరుద్ధరించిన 'హెల్ప్ డెస్క్' విభాగం అద్భుత ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. పండుగలు, సెలవు దినాలతో సహా ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ విభాగం ప్రజలకు సేవలందిస్తోంది.మేనేజర్ యన్. చిన్నరాముడు పర్యవేక్షణలో ముగ్గురు సిబ్బందితో సమర్థవంతంగా పనిచేస్తున్న ఈ విభాగం పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారి మరమ్మత్తులు, ముళ్ల తొలగింపు, తాగునీటి సరఫరా, జంతు బెడద వంటి అనేక చిన్న సమస్యలను వేగంగా పరిష్కరిస్తోందని కమిషనర్ వివరించారు.
గత నెలలో స్వీకరించిన 148 ఫిర్యాదుల్లో 94 పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రజల ఇబ్బందులు తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.
ప్రజలు ఏవైనా ఫిర్యాదులు, ఇబ్బందులు ఎదుర్కొంటే 08518-221847 నంబరుకు కాల్ చేయవచ్చని, లేదా



వాట్సాప్ 7422992299 ద్వారా సమాచారం ఇవ్వవచ్చని కమిషనర్ సూచించారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అధికారం రాక ముందు ఒక మాట వచ్చిన తర్వాత మరో మాట!

**అప్పులు చేసి పప్పులు బెల్లం పంచుతున్న ప్రభుత్వం : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య విమర్శ**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 13)**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం రాక ముందు ఒక మాట, వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడుతున్నారని, అప్పులు చేసి పప్పులు బెల్లం పంచుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య విమర్శించారు.గురువారం సీఆర్ భవన్‌లో ఆయన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, పీ. రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో చంద్రబాబు సంపద సృష్టించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో ?2.5 లక్షల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. కానీ ఆ డబ్బుతో రాష్ట్రానికి ప్రయోజనం లేకుండా పప్పులు, బెల్లం పంచుతున్నారని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని పరిశ్రమలు స్థాపించిందో, ఎంత ఉపాధి కల్పించిందో, ఎంత సంపద సృష్టించిందో చెప్పలేకపోతున్నదని ఆయన విమర్శించారు. కడప ఉక్కు కర్మాగారం హామీ ఇచ్చి ఆరు నెలలు గడిచినా ఒక్క అడుగు ముందుకు వేయలేదని చెప్పారు. పరిశ్రమల పేరుతో భూములను కార్పొరేట్





సంస్థలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు.విశాఖలో టీసీఎస్‌కు ఎకరాకు కేవలం 19 పైసల చొప్పున భూములు ఇచ్చి ప్రజా వనరులను వృథా చేస్తున్నారని చెప్పారు. ఒకప్పుడు వైసీపీ ప్రభుత్వ భూకేటాయింపులను వ్యతిరేకించిన చంద్రబాబు, ఇప్పుడు అదే షిర్డిసాయి కంపెనీకి 8600 ఎకరాలు ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు.
భూ బ్యాంక్ పేరుతో లక్ష ఎకరాలు గుర్తించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, అమరావతిలో రైల్వే స్టేషన్‌కు 1600 ఎకరాలు, విమానాశ్రయానికి 14 వేల ఎకరాలు భూసేకరణ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. పేదలకు రైలు బోగీలు లేవు, కానీ విమానాశ్రయం అవసరమా? అని ప్రశ్నించారు.కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ విధానాలకు ఊతమిస్తున్నాయని, మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేట్ వారికి అప్పగించారని ఆయన మండిపడ్డారు. జగన్ కాలంలో 47 శాతం ప్రైవేట్ వారికి ఇచ్చి విమర్శించిన చంద్రబాబు, ఇప్పుడు 100 శాతం ప్రైవేటీకరణ చేస్తున్నాడు, అన్నారు.
మెడికల్ సీటు కోసమే కోటి రూపాయలు కావాలనడం, మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారిందని అన్నారు. రాష్ట్రంలో 4 వేల మూతపడిన కళాశాలలు తిరిగి ప్రారంభించడంలో ప్రభుత్వం విఫలమైందని, యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులు కూడా భర్తీ చేయడం లేదని తెలిపారు.రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఎవరూ సంతోషంగా లేరని ఆయన విమర్శించారు. చంద్రబాబు మోడీని పొగిడితే, మోడీ లోకేష్‌ను పొగడుతున్నాడు అని ఎద్దేవా చేశారు.రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ సుగాలీ ప్రీతీబాయి కేసును సీబీఐకి ఇవ్వాలని చెప్పి ఇప్పుడు మౌనం వహించడం దారుణమన్నారు. టిడ్కో ఇళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల స్థలం పేదలకు ఇవ్వాలని కోరారు.సీపీఐ పరిశ్రమలకే వ్యతిరేకం కాదని, కానీ దోపిడీకి వ్యతిరేకమని ఈశ్వరయ్య స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తే, వీటిపై సీపీఐ తీవ్ర పోరాటం చేస్తుంది, అని హెచ్చరించారు.
ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్. మునెప్ప, ఎన్. లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. జగన్నాధం, రామకృష్ణారెడ్డి, కారుమంచి, విరూపాక్షి, కె. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలపై సమీక్షా సమావేశం

**డేటా ఎంట్రీ ఆపరేటర్స్ సమయపాలనతో సేవల నాణ్యత పెంచాలని సూచన**
**అదనపు డీఎంఈ , సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 13)**
ఆసుపత్రి అదనపు డీఎంఈ % సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన నెలవారీ కేసులను నిర్ణయించిన టార్గెట్‌లను అధిగమించేలా సేవలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.అలాగే, క్లైమ్ మరియు ప్రియారిటైజేషన్ కేసులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమయపాలనతో పని చేస్తూ పేషెంట్లకు ఉత్తమ వైద్య సేవలు అందించాలన్నారు.అన్ని విభాగాలలో పెండింగ్ కేసులు లేకుండా నిరంతర పరిశీలన చేయాలని సూచిస్తూ,సడన్ సర్ప్రైజ్ విజిట్లలో నిర్లక్ష్యం కనపడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆర్ ఎం ఓ డా. వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎస్ ఆర్ ఎం ఓ డా. పద్మజ, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.


# శిశువుల సంరక్షణ కోసము కర్నూలు రైల్వే స్టేషన్ లో ఉయ్యాల ఏర్పాటు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 13)** ప్రత్యేక దత్తత కేంద్రం ఆధ్వర్యంలో ఈరోజు 13.11.2025 తేదీన కర్నూలు రైల్వే స్టేషన్ లో ఊయలను జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారిక అధికారి పి. విజయ గారు ప్రారంభించడం జరిగినది. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా తమ వక్తిగత సమస్యల వలన తమా శిశువులను వద్దు అనుకునప్పుడు శిశువులను ముల్ల కంచలలో గానీ,చేతకుప్పలోగని, పార వేయకుండా శిశువులను సురక్షితమైన ప్రదేశాలలో వదలాలని తెలియజేయడం జరిగినది. ఎందుకనగా ఎక్కడ పడితే అక్కడ శిశువులను వదిలేయడం వల్ల శిశువులు ప్రమాదానికి గురై కొన్ని సందర్భాల్లో మరణించడానికి కూడా అవకాశం ఉంటుందని కావున ఆ విధంగా జరగకుండా ఉండేదుకు శిశువుల సంరక్షణ కోసము స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణములో ఉయ్యాలని ఏర్పాటు చేయడం జరిగినది తెలపాలని ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డిఎంఓ జి. వినయ్ కుమార్, ఏఎస్ఐ ప్రకాష్ మరియు రైల్వే సిబ్బంది, మరియు జిల్లా బాలల పరిరక్షణ అధికారిT. శారద,SAA మేనేజర్ మెహతాజ్ బేగం, చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సిబ్బంది సుంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు అర్బన్‌లో రూ.136.46 లక్షలతో డ్రైనేజ్ పనులకు శ్రీకారం

**ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి చేతుల మీదుగా భూమిపూజలు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 13)**
కల్లూరు అర్బన్ పరిధిలోని 20వ వార్డు బీటీఆర్ నగర్‌లో రూ.37.46 లక్షలతో, వాసవి నగర్‌లోని వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలో రూ.50 లక్షలతో, టెలికాం నగర్ సచివాలయం సమీపంలో రూ.49 లక్షలతో మొత్తం రూ.136.46 లక్షల వ్యయంతో డ్రైనేజ్ నిర్మాణ పనులకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి భూమిపూజలు నిర్వహించారు.తరువాత ఆమె టెలికాం నగర్ పార్క్ వద్ద ఉన్న 51, 52 సచివాలయాలను తనిఖీ చేసి, సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అండగా నిలిచి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, 19వ వార్డు ఇన్‌చార్జ్ మరియు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఓర్వకల్లు టిడిపి మండల కన్వీనర్ బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్కే శ్రీనివాసరావు, వార్డు నాయకులు శ్రీకాంత్, చాంద్ బాషా, రమేష్ యాదవ్, మహిళా నాయకులు వసుంధర, రాములమ్మ, స్వాములు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రిఎన్ఎండి ఫరూక్



నంద్యాల **నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి ఫరూక్ గారి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రివర్యులు ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరఫున, తెలుగుదేశం పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# నేడు పట్టణ ప్రణాళిక సమస్యలపై "ఓపెన్ ఫోరం"

**పౌరుల సమస్యలకు సత్వర పరిష్కారం కమిషనర్ పి. విశ్వనాథ్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 13)**
కర్నూలు నగరంలోని పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లక్ష్యంగా, నగరపాలక సంస్థ శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.
నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఎస్బిఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరగనుంది.పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలు, నిర్మాణ అనుమతుల సేవల్లో తలెత్తుతున్న ఇబ్బందులు వంటి అంశాలపై పౌరులు తమ ఫిర్యాదులను నేరుగా చెప్పవచ్చని ఆయన పేర్కొన్నారు.ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, సంబంధిత అధికారులను చర్యలకు ఆదేశిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. పౌరుల సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకతను పెంపొందించి, వేగవంతమైన సేవలందించడానికి తోడ్పడతాయి అని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ పి. విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు.



# మీకోసం ఊపిరి ఉన్నంతవరకు పని చేస్తాం

**తప్పు చేస్తే కాలర్ పట్టుకుని నిలదీయండి**

**ప్రమాణ స్వీకారోత్సవంలో పరిటాల సునీత ఉద్వేగ భరిత ప్రసంగం**

**అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం**

**భారీగా హాజరైన పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు**



**అనంతపురం రాప్తాడు, నవంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** మా ప్రాణం మీరే... మీరే మమ్మల్ని ముందుండి నడిపించారు. ఊపిరి ఉన్నంతవరకు మీ కోసమే పని చేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం అట్టహాసంగా సాగింది. నగరంలోని బైపాస్ రోడ్ లో ఉన్న ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో వందలాదిగా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పసుపు జెండాకు వందనం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ఇతర నాయకులు కీ శే ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు నివాళు లర్పించారు. అనంతరం నియోజకవర్గంలో మరణించిన తెలుగుదేశం పార్టీ సభ్యులకు నివాళి అర్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన 1350 మంది బూత్, గ్రామ, యూనిట్, క్లస్టర్, మండల కమిటీల సభ్యుల చేత ఉమ్మడిగా ప్రమాణ స్వీకారం చేయించి వారందరికీ శాలువాలు పూలతో సన్మానం చేశారు. కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులు, మనోహర్ నాయుడు, ఆదోని కృష్ణమ్మ, తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు అంజనప్ప ఇతర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో ఎంతోమంది కష్టపడి నాయకులు పనిచేశారని వారందరికీ తగిన గుర్తింపునిచ్చే బాధ్యత తమదన్నారు. ఇప్పటివరకు చాలామంది నాయకులకు ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా పదవులు వచ్చాయని వారు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఇంకా కొన్ని పదవులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరలోనే ఎంపిక చేస్తామన్నారు. పార్టీలో చిన్న చిన్న సమస్యలు వస్తూ ఉంటాయని వాటన్నింటినీ మనసులో పెట్టుకుని ఇంట్లో అలిగి కూర్చోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు. మీకు ఏ సమస్య ఉన్న పరిటాల కుటుంబం 24%ఇ%7 అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికే చాలా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇంకా మీ గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇంకా పింఛన్లు రానివారు, ఇళ్ల స్థలాలు వంటి సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సమస్యలన్నింటినీ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే అవన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మనల్ని నమ్మి ఓటు వేసిన ప్రజలకు, అలాగే కష్ట కాలంలో మన కోసం పనిచేసిన కార్యకర్తలను ఎప్పటికీ మరువబోమన్నారు. వారికి ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయని ప్రకాష్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత నాయకుల మీద ఉందన్నారు. నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను అంటే అదంతా మీరు పడ్డ కష్టం వల్లనేనన్నారు. అందుకే ఊపిరి ఉన్నంతవరకు మిమ్మల్ని మర్చిపోయే ప్రసక్తి లేదన్నారు.







**మహిళపై ఓడిపోయిన అసమర్థుడు**

ప్రకాష్ రెడ్డి ఒక మహిళపై మూడుసార్లు ఓడిపోయిన అసమర్థుడన్నారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి, ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి నియోజకవర్గంలో ఎక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు. అందుకే 25 వేల ఓట్ల తేడాతో ప్రకాష్ రెడ్డిని ఓడించారన్నారు. నా గెలుపు కోసం పనిచేసిన ఏ ఒక్కరిని నేను మర్చిపోనన్నారు. మనం చేస్తున్న మంచి పనులు చూసి నియోజకవర్గంలో తనకు మనుగడ ఉండదన్న ఉద్దేశంతో ప్రకాష్ రెడ్డి పరిటాల కుటుంబం గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. నాతో పాటు పరిటాల రవి కుమారులైన పరిటాల శ్రీరామ్, సిద్ధార్థ మీద కూడా నిందలు వేస్తున్నారన్నారు. తాము పరిటాల రవి పేరును మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకే ప్రయత్నం చేస్తున్నామని... ఆయన పేరు తగ్గించే ప్రయత్నం ఎక్కడా చేయబోమన్నారు. అలా చేస్తే కాలర్ పట్టుకుని నిలదీసే హక్కు ప్రతి కార్యకర్తకు ఉంటుందన్నారు. నిత్యం పరిటాల కుటుంబాన్ని ఏదో ఒకటి అంటేనే వారికి మనుగడ ఉంటుందని.. అందుకే ప్రకాష్ రెడ్డి ఇలా అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. పార్టీ నాయకులకు కానీ కార్యకర్తలకు కానీ ఏమైనా సమస్యలు ఉంటే మీలో మీరే చర్చించుకోకుండా మా వరకు సమస్య తీసుకొని వస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. ఎవరో చెప్పే గాలి మాటలు విని మీరు ఇంకోలా ఆలోచించవద్దన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తాము అండగా ఉంటామని ఊపిరి ఉన్నంతవరకు నాతోపాటు శ్రీరామ్ కూడా మీకోసమే పని చేస్తారని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# అక్రమ కేసులు పెడతామంటే ఉపేక్షించం

**వైసీపీ నాయకులను బెదిరిస్తే స్టేషన్ ముందే బైఠాయిస్తాం**

**న్యాయం కోసం డీజీపీ దృష్టికి తీసుకెళ్తాం**

**సీఐ రాజేంద్రనాథ్ గతంలో ఏం చేశారో అన్నీ తెలుసు**

**వైసీపీలో యాక్టివ్‌గా ఉంటే స్టేషన్లకు పిలిచి బెదిరిస్తారా?**

**సాకే చంద్రశేఖర్ మండిపాటు**

**పోలీసులు ఇదే పద్ధతి కొనసాగితే లీగల్‌గా ముందుకెళ్తాం**

**వైఎస్ఆర్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉమాపతి**



**అనంతపురం క్రైమ్, నవంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్‌గా ఉంటే పోలీస్‌స్టేషన్లకు పిలిపించి కేసులు పెడతామని బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ అన్నారు. న్యాయం కోసం అవసరమైతే పోలీస్‌స్టేషన్ ఎదుటే బైఠాయిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం అనంతపురంలో నిర్వహించిన 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ విజయవంతమైంది. ఈ క్రమంలో ర్యాలీలో యాక్టివ్‌గా పాల్గొన్న వారిని గుర్తించి వారిలో కొందరు యువజన, మైనార్టీ నేతలను గురువారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి చేయి చేసుకున్నారు. ఈ విషయాన్ని యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత లీగల్ సెల్ నాయకులతో కలిసి త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి జరిగిన ఘటనపై సీఐ రాజేంద్రనాథ్‌తో మాట్లాడారు. పాత కేసులున్న వారిని స్టేషన్‌కు పిలిపించినట్లు సీఐ చెప్పగా.. ఒక్క కేసు కూడా లేని వాళ్లను కూడా తీసుకొచ్చారని సాకే చంద్రశేఖర్ తెలియజేశారు. పైగా అసభ్యంగా మాట్లాడుతూ బెదిరించి పోలీసులే చేయి చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. అనంతరం వైసీపీ నాయకులు బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీలో యాక్టివ్‌గా పాల్గొన్న వారిని గుర్తించి భయభ్రాంతులకు గురి చేసేలా ఫొటోలు పెట్టుకుని మరీ పోలీసులు భయపెట్టినట్లు సాకే చంద్రశేఖర్ తెలిపారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో యువకులను కొట్టారని, కేసులు పెడతామని బెదిరించినట్లు చెప్పారు. ఎందుకు తీసుకొచ్చారని సీఐ రాజేంద్రనాథ్‌ను అడిగితే అవాస్తవాలు చెబుతున్నారని మండిపడ్డారు. స్టేషన్‌కు తీసుకొచ్చిన వాళ్లలో కొందరిపై ఒక్క కేసు కూడా లేదని తెలిపారు. "ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు తొత్తులుగా ఉండాలంటే ఉండండి. అది మీ విజ్ఞత. ఇదే సమయంలో మా వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించము. న్యాయం కోసం స్టేషన్ ముందే బైఠాయిస్తాం. త్రీటౌన్ సీఐ గతంలో ఏం చేశారో, ఎలాంటి వ్యవహారాలు నడిపారో అన్నీ తెలుసు. అవన్నీ ఇప్పుడు చెప్పడం సందర్భం కాదు. పోలీసుల వ్యవహారశైలి ఇలాగే ఉంటే ఎస్పీ దృష్టికి తీసుకెళ్తాం. అప్పటికీ న్యాయం జరగకుంటే డీజీపీ దృష్టికి తీసుకెళ్తాం" అని సాకే చంద్రశేఖర్ స్పష్టం చేశారు. వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉమాపతి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. అనంతపురంలో ర్యాలీ విజయవంతం కావడంతో టీడీపీ నేతల్లో గుబులు మొదలైందని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బైండోవర్ పేరుతో వైసీపీ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు పిలిచారన్నారు. సీఐని అడిగితే పాత కేసులని దాట వేసినట్లు చెప్పారు. ఇదే పద్ధతి కొనసాగితే లీగల్‌గా పోరాటం చేస్తామన్నారు. ఎవరిపై అయినా దాడి చేసి గాయపరిస్తే ప్రైవేట్ కేసులు పెట్టి కోర్టు ద్వారా శిక్షిస్తామని స్పష్టం చేశారు. వైసీపీ యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అనంతపురంలో ర్యాలీ కొనసాగిందన్నారు. అయినా కూడా యువజన విభాగం నాయకులను ఇబ్బంది పెట్టాలని పోలీసులు చూస్తున్నారని తెలిపారు. అక్రమ కేసులు పెడతామంటే చూస్తూ ఊరుకోమని, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో వైసీపీ ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, న్యాయవాది బాషా, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జానీ, సాంస్కృతిక విభాగం నగర అధ్యక్షుడు కసిరెడ్డి కేశవరెడ్డి, మైనార్టీ విభాగం నాయకుడు ఆసిఫ్, యువజన విభాగం నగర ఉపాధ్యక్షుడు వినీత్, నగర కార్యదర్శి మైను, యువజన విభాగం నాయకులు దాదు, హర్ష, సుబ్బారావు, రోహిత్, ఆకాష్, ఘన, ప్రసాద్, కిరణ్, ట్రేడ్ యూనియన్ నాయకుడు అనిల్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజలకు భద్రత భరోసా

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో పటిష్ట చర్యలు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 13)** కర్నూలు జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు పట్టణాలు, గ్రామాలలో సచేతనంగా పర్యటిస్తూ ప్రజలలో భద్రతా నమ్మకం పెంచుతున్నారు.

వాహనాల తనిఖీలతో నేర నియంత్రణఅనుమానాస్పద వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిషేధిత వస్తువులు, గంజాయి వంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాయి.సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలుప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.రహదారి భద్రతపై కట్టుదిట్టమైన పర్యవేక్షణద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారు డ్రైవర్లు సీటు బెల్టు ధరించడం తప్పనిసరి అని పోలీసులు స్పష్టం చేశారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు నిరంతర తనిఖీలు జరుగుతున్నాయి.నియమాలు ఉల్లంఘించిన వారిపై చర్యలుమైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఆటోలలో అధిక ప్రయాణికులు వంటి ప్రమాదకర చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.భద్రతా సమస్యలు? వెంటనే సమాచారం ఇవ్వండిప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే స్థానిక పోలీసు స్టేషన్, డయల్ 112 లేదా డయల్ 100 కు వెంటనే సమాచారం ఇవ్వాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# దళితులపై దాడులను ఖండించిన బీఎస్పీ పార్టీ నాయకులు



**గుత్తి నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని బిఎస్పి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం నందు నివాళులర్పించి దళితుల మీద, ఆదివాసుల మీద, నిత్యము దాడులు జరుగుతున్నందువలన నవంబర్ 3న కూడా ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం బండ్లపూడి గ్రామం లో , ఏసుదాసు అనే దళితుల మీద టీడీపీ వర్గానికి చెందిన సుబ్బారెడ్డి వర్గస్తులు అగ్రకులస్తులైనటువంటి వారు దళితుల మీద దాడి కట్టలతో కొట్టడం వారు దౌర్జన్యం ఎంతకాలం ఇలాంటివి జరుగుతాయని బీఎస్పీ పార్టీ నాయకులు ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ. రాయలసీమ ఇన్చార్జ్ గద్దల నాగభూషణ. గుంటకల్ నియోజకవర్గం. అధ్యక్షుడు విజయ్. బీఎస్పీ పార్టీ నాయకుడు రామాంజనేయులు,గొజ్జపల్లి సుధాకర్. అనురాధ. గొందిపల్లి ఓబులేసు. బిఎస్పి పార్టీ నాయకులు దళితుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు పొందిన పంచాయితీరాజ్ ఉద్యోగులు

**నియామక ఉత్తర్వులను అందజేసిన చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**





**అనంతపురం జడ్పీ, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** పంచాయితీరాజ్ వ్యవస్థలో పనిచేస్తున్న ఐదు మంది పరిపాలనాధికారులకు, ఐదు మంది విస్తరణాధికారులకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ పదోన్నతులు కల్పించారు. నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో

చైర్ పర్సన్ అధికారులుగా పదోన్నతులు కనిపిస్తూ...ఎ.వెంకటా చలపతి యం.పి.పి కనగానపల్లి, జి.గంగాధర్ యం.పి.పి అగలి, బి.రత్నా బాయి యం.పి.పి పెద్దపప్పూరు, యల్.రామ్ కుమార్ యం.పి.పి తనకల్లు, టి.రామకృష్ణ యం.పి.పి గాండ్లపెంట, బి.హరికృష్ణ బాలాజి, యం.పి.పి చిలమత్తూరు, యు.దేవదాసు యం.పి.పి గుంతకల్, సి.రాధాకృష్ణ యం.పి.పి విడపనకల్లు, కె.దామోదరమ్మ, యం.పి.పి హిందూపుర%శీ%, యన్. అశోక్ కుమార్ రెడ్డి యం.పి.పి నల్లచెరువు, వీరిని నియమిస్తూ పదోన్నతుల స్థల నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పదోన్నతి పొందిన ఉద్యోగులు పంచాయితీ రాజ్ వ్యవస్థకు మంచి పేరు తీసుకువచ్చేలా మరింత భాద్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.శివ శంకర్ , సంభందిత సెక్షన్ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో స్వాములకు వన భోజనం పెట్టించిన ఆర్కే రెడ్డి





**ఓర్వక్కలు ప్రతినిధి, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామంలో అయ్యప్ప స్వాములు శివ స్వాములకు భవాని స్వాములకు అందరికీ కార్తీక మాసం గుట్టపాడు లో ఆర్కే రెడ్డి భోజనాలు పెట్టడం జరిగింది, దీక్ష వేసుకున్న స్వాములు అందరూ ఆర్కే రెడ్డి కుటుంబాన్ని ఆశీర్వదించారు

# పోలీసు అమరవీరుల వారోత్సవం సందర్భంగా పోటీలు

## విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేత





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్12 (రిపబ్లిక్ న్యూస్)** పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వీరజవాన్లను స్మరించుకుంటూ పట్టణంలోని కె.వీ.ఆర్ కళాశాల, శ్రీ చైతన్య పాఠశాలలో వివిధ సాహిత్య, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. కె.వీ.ఆర్ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో కే.ఇందిరశ్వనీ, పి.ప్రేమ్‌కుమార్, ఎన్.మయూరి, జి.ప్రణీత, ఎం.వర్ష, బి.చంద్రిక విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా గురువారం నాడు పోలీస్‌స్టేషన్ లో జరిగిన కార్యక్రమంలో సీఐ వై.వై.ఎల్.నాయుడు విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.మోహనరావు,కే.సూర్యవంశీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చండీ హెూమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు,కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని వివర్స్ కాలనీ మైదానం లో 87వ విశ్వశాంతి మహాయాగ మహెూత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.14 రోజుల పాటు సాగే ఈ మహాయాగ మహెూత్సవాలలో భాగంగా 13 వ రోజు నిర్వహించిన చండీ హెూమాలలో ఎంఎల్ఏ బీ.వి జయనాగేశ్వరరెడ్డి తో కలిసి ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. చండీ హెూమం చేసిన ఎంపీ, ఎంఎల్ఏ లు, అనంతరం పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# మొదటిసారి కర్నూలుకు వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కామ్రేడ్ ఈశ్వరయ్య,



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై మొదటసారి కర్నూలు జిల్లాకు వచ్చినటువంటి విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఉద్యమకారుడు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య కి స్వాగతం పలుకుతున్న సిపిఐ ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్, దస్తగిరి, గొల్ల మల్లికార్జున,రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య ను కలిసిన ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు




**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్య మొదటిసారిగా కర్నూలు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు పుష్పగుచ్ఛ ఇచ్చి స్వాగతం పలికి రైతు సమస్యల మీద ప్రత్యేకంగా ఆలోచించాలని అలాగే పత్తి రైతులకు కింటాకు 12 వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని అలాగే రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర ఇచ్చే విధంగా రైతాంగ పోరాటాలు కలిసి చేద్దామని కోరుతూ స్వాగతం పలికి పుష్పగుచ్ఛ ఇచ్చి రైతుల సమస్యలను నెరవేర్చి విధంగా పోరాటాలు కలిసి చేయాలని అన్నారు,ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కార్యదర్శి బి రాముడు కృష్ణ నాయక్, బొందిమడుగుల గొల్ల మల్లికార్జున, పుల్లన్న, భాష,మొదలు పాల్గొన్నారు,

# తల్లిదండ్రుల తర్వాత మనకు పోలీసుల రక్షణ సోషల్ మీడియా వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దు




**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలంలోని ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సునీల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అపరిచిత వ్యక్తుల నుంచి లేదా బ్యాంకుల పేరుతో వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా నంబర్లు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోరాదని సూచించారు. సైబర్ మోసగాళ్ల ఉచ్చు నుంచి బయటపడాలంటే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మరియు ఎవడో చోటా మోటా నాయకులు వెనుకున్నారని పోలీసులపై రుబాబు వద్దు,పోలీస్ వాళ్ళు కుటుంబాలను విడిచి మన కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని మనకోసమే శ్రమించేది మనకోసమే, ఇంట్లో తల్లిదండ్రుల మాట వినకపోతే కుటుంబాల్లో చెడిపోతాం, తల్లిదండ్రుల తర్వాత నాలుగు మాటలు తిట్టి ఒక దెబ్బ కొట్టిన సమాజం పట్ల బాధ్యతగా వెలగాలని చెప్పే హక్కు పోలీసులకే ఉంది, కాబట్టి వారి మాటలు వినకపోతే సొసైటీ లోనే నాశనం అవుతాం, మనకోసమే నిరంతరం పోరాటం చేసే శ్రామికులు పోలీసులు మాత్రమే ప్రతి ఒక్కరు ఇది గుర్తుపెట్టుకోవాల్సిందిగా పోలీసులపై ఎప్పుడైనా ఎక్కడైనా ఏమన్నా అన్నారు అంటే అది మన మంచి కోసమేనని అర్థం చేసుకోవాలి

# పిల్లల భవిష్యత్తుకు పునాది వేయడంలో పాఠశాలల పాత్ర కీలకం






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్13: (రిపబ్లిక్ న్యూస్)** పిల్లల భవిష్యత్తుకు పునాది వేయడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక విలువలు, క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, సామాజిక నైపుణ్యాలు కూడా అవసరమని సూచించారు.గురువారం ఉదయం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సింగ్‌నగర్‌లోని శ్రీరామ్ పాఠశాల ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్పోర్ట్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బొండా ఉమ మాట్లాడుతూ, శ్రీరామ్ స్కూల్ యాజమాన్యం ఒక రోజు ముందుగానే పిల్లల కోసం అద్భుతమైన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, క్రీడలు వంటి అనేక రంగాల్లో శిక్షణ ఇస్తోందని ప్రశంసించారు. గతంలో సింగ్‌నగర్ బసవ పున్నయ్య స్టేడియంలో కూడా ఈ పాఠశాల ఆధ్వర్యంలో అద్భుతమైన స్పోర్ట్స్ మీట్ నిర్వహించామని గుర్తుచేశారు. చదువుతో పాటు శారీరక వ్యాయామం, ఫిజికల్ ఫిట్‌నెస్ కూడా ప్రతి విద్యార్థికి తప్పనిసరి కావాలని సూచించారు. విద్యార్థుల్లో కొందరు టెన్త్ క్లాస్‌లో 594 మార్కులు సాధించడం పాఠశాల క్రమశిక్షణ కు నిదర్శనమని అన్నారు. టీచర్లు, మాస్టర్లు పిల్లలపై చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయ మని పేర్కొన్నారు.తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలకు హాజరై వారిని ప్రోత్సహిస్తే, అది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని బొండా ఉమ తెలిపారు. భవిష్య త్తులో కూడా ఇటువంటి కార్యక్ర మాలను శ్రీరామ్ స్కూల్ యాజమాన్యం కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా బొండా ఉమ ప్రతిభావంతమైన ఉపాధ్యాయులను సన్మానించి, పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కంచికచర్లలో టీడీపీ ఇన్చార్జిల ప్రమాణ స్వీకారం ఘనంగా

## ప్రజలతో మమేకమై పార్టీ బలపరచాలని ఎమ్మెల్యే సౌమ్య









**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, నవంబర్ 13(రిపబ్లిక్ న్యూస్)** కంచికచర్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గురువారం మండల, గ్రామ పార్టీ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అది తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఉద్యమం" అని పేర్కొన్నారు. తెలుగు వారి స్వాభిమానాన్ని ఢిల్లీకి చాటి చెప్పిన మహానీయుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలను ఆమె స్మరించుకున్నారు. "పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు తప్పక లభిస్తుంది. పదవి పెద్దది, చిన్నది అనేది కాదు ౹ అది దక్కడం స్వయంగా ఒక గౌరవం," అని ఆమె అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలాన్ని పెంచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు, స్కీమ్ ప్రెసిడెంట్లు, మండల పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రాఘవపురంలో కొత్త కేంద్రియ విద్యాలయానికి అప్రోచ్ రోడ్ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మండలంలోని రాఘవపురం గ్రామంలో కొత్తగా మంజూరైన కేంద్రియ విద్యాలయానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులను ఎమ్.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం కింద విడుదల చేసినట్లు ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన నిధుల ద్వారా రాఘవపురం గ్రామం లోని కొత్త కేంద్రియ విద్యాలయా నికి సులభంగా చేరుకునే విధంగా డబ్ల్యూ.బి.ఎం రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "రాఘవపురంలో కేంద్రియ విద్యాలయం మంజూరైనది విద్యారంగానికి గొప్ప ప్రగతి. ఈ రోడ్డు నిర్మాణం వల్ల గ్రామస్తు లకు రవాణా సౌకర్యం మెరుగు పడుతుంది," అని పేర్కొన్నారు.


PROCEEDINGS OF THE COLLECTOR & DPC,MGNREGA, NTR DISTRICT.
Present : Dr.G.Lakshmisha, I.A.S.,

RC. No: 39 & e.file no.105789/2025/DWMA-NDG, dt.10.11.2025

Sub:- WORKS –MGNREGS – DWMA, NTR District – Works – Providing WBM Approach road to Kendriya Vidyalayam in Raghavapuram of Nandigama Mandal with an Est.cost of Rs.20.00 lakhs -Basing on the material entitlement for the Financial Year 2025-26 under MGNREGS - Administrative sanction - Orders issued.

Ref:- 1).Circular No. 1242345/CPR&RD/EGS/PM(SP)/2020,dt: 26.09.2024.
2).Letter No.08/WHIP/MLA/NDG/Works,dt.14.10.2025 of the Hon'ble MLA Nandigama (letter address to Collector &District Magistrate NTR District).
3.The PO/MPDO Nandigama submitted Grama Sabha approval & Mandal Parishad resolution.
5.Note orders of the Collector & DPC MGNREGS NTR District, dt.05.11.2025.

&&&&

The Core objective of the MGNREG Act under para 7 of schedule I is to provide wage employment to the adult wage seekers who are willing to do unskilled wage work and thereby Creation of productive assets in rural areas. All the works shall be identified from the admissible works and placed before the Grama Sabha for approval and to be executed by the Gram Panchayats or other implementing agencies, along with the expected outcomes.

As per section 1 Para 14 (6) of the Act, "the District Programme Coordinator (DPC) shall prepare a labour budget for the next financial year containing the details of anticipated demand and works for unskilled manual work in the district and also plan for engagement of wage seekers covered under the scheme and submit the same to the District Panchayat."

Vide reference 1st cited, detailed guidelines for Planning and identification of works for the FY 2025-26under MGNREGA were communicated to incorporate in the planning exercise of MGNREGS for the FY 2025-26.


In the reference 2nd cited, the Hon'ble MLA Nandigama has requested to Providing WBM Approach road to Kendriya Vidyalayam in Raghavapuram Village of Nandigama Mandal with an estimate cost of Rs.20.00 lakhs, and also stated that the existing approach road to the School site in a severely damaged condition,causng significant inconvenience to local people.Given the importance of this educational institution and lack of sufficient funds with Gram Panchyat,it is imperative that a proper road be constructed to facilitate safe and smooth access.

In the reference 3rd,the MPDO/PO Nandigama Mandal has submitted to Providing WBM Approach road to Kendriya Vidyalayam in Raghavapuram of Nandigama Mandal with an estimate cost of Rs.20.00 lakhs Grama Sabha approval & Mandal Parishad resolution for issue of Administrative sanction orders.

ORDER:-

In view of the above, it is submitted that the Administrative sanction orders [illegible]

# జగ్గయ్యపేటలో పాస్టర్ కుమారుని వివాహం



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని చిలకల్లు రోడ్డులోని శుభమస్తు కళ్యాణ మండపంలో పాస్టర్ మాదాసు సంసోను కుమారుని వివాహ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీ నేతల తీరు హాస్యాస్పదం : కొట్టె బద్రి






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** మెడికల్ కళాశాల వ్యవహారంపై వైసీపీ నేతలు చేస్తున్న రాజకీయ నాటకాలు ప్రజలకు నవ్వు తెప్పిస్తున్నాయని జనసేన నాయకుడు కొట్టె బద్రి వ్యాఖ్యానించారు. సంతకాల సేకరణ పేరుతో పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

**విద్యా సంస్థల ప్రైవేటీకరణకు జీవోలు తెచ్చిన వైసీపీ**

"ఇప్పుడేమో పీపీపీ విధానంపై మొసలి కన్నీరు కారుస్తున్న వైసీపీ నేతలు, తమ ప్రభుత్వం లో విద్యా సంస్థల ప్రైవేటీకరణ కు జీవో నంబర్లు 42, 50 తీసుకువచ్చిన విషయం ప్రజలు మరచిపోలేదు" అని బద్రి అన్నారు.నందిగామ కేవీఆర్ కాలేజీని ప్రైవేట్ పరంగా మార్చడానికి వ్యతిరేకంగా విద్యార్థులు నిరసన వ్యక్తం చేసినప్పుడు 31మంది విద్యార్థులను పోలీసులు ఈడ్చుకుపోయిన ఘటన అందరికీ గుర్తుందన్నారు.

ఆ సమయంలో మొండితోక జగన్మోహన్‌రావు ఆదేశాల మేరకు విద్యార్థులను చందర్లపాడు, కంచికచర్ల పోలీస్ స్టేషన్లకు తరలించి అరెస్ట్ చేయించారని ఆయన పేర్కొన్నారు.

**డ్రామాలతో దృష్టి మళ్లింపు**

"కల్తీ లడ్డు, కల్తీ లిక్కర్ వ్యవహారాలను కప్పిపుచ్చుకునేందుకే వైసీపీ నేతలు ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారు" అని బద్రి ఎద్దేవా చేశారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి వస్తున్నపెట్టుబడులు, సంక్షేమ పథకాలు చూసి వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని తెలిపారు. "వైద్య కళాశాలలు పూర్తయ్యాక 1,500 సీట్లు లభిస్తాయి. అందులో 725 సీట్లు ఉచితం. ఇది ప్రజలకు మేలు చేసే నిర్ణయం" అని బద్రి వివరించారు.రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ ఇప్పటికే స్పష్టతనిచ్చినప్పటికీ వైసీపీ నేతలు ప్రజల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు.

**"చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడండి"**

"వైసీపీ నేతలకు నిజంగా ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వెళ్లి మాట్లాడండి. ప్రజా రోడ్లను ఆక్రమించి సంతకాల సేకరణ పేరుతో ట్రాఫిక్ ఇబ్బందులు సృష్టించడం తగదు" అని బద్రి సూచించారు.

# కొర్లకుంటలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం.

**ఓబులవారిపల్లి నవంబర్ 13 ప్రజా రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లి మండలం లోని కొర్లకుంట గ్రామంలో గురువారం జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ %ూా% నిశ్చల, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అసిస్టెంట్ ఆచార్యులు డాక్టర్ హరి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అనంతరాజుపేట హార్టికల్చర్ యూనివర్సిటీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని కొర్లకుంట గ్రామంలో వీధులకు పిచ్చి మొక్కలను ఏరువేసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి అనంతరం గ్రామస్తులకు ప్లాస్టిక్ వాడకడం వలన కలిగే దుష్ప్రభావాలను నష్టాలను గ్రామస్తులకు వివరించారు ప్లాస్టిక్ దూరంగా ఉండాలని ప్లాస్టిక్




వాడకాన్ని నిరోధించాలని వారికి సూచించారు

ఎన్ ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరంలో మూడవ రోజు

గ్రామంలోని అంగన్వాడీ విద్యార్థులకి మరియు ఎమ్.పి.యు.పి స్కూల్ కోర్లకుంట విద్యార్థులుకి ప్లాస్టిక్ వ్యర్థాలు నుంచి వివిధ మోడల్స్ తయారు చేసే విధానన్ని చూపించారు. ఒక మోడల్ని తయారు చేసి ఎన్.ఎన్.ఎన్ వాలంటీర్లు బడిలో ఏర్పాటు చేశారు.

అనంతరం పచ్చి బొప్పాయి పండ్లు నుంచి ట్యూటీ ఫ్రూటి తయారు చేసే విధానన్ని గ్రామంలోని మహిళలకు తెలియ చేయడం జరిగింది. అనంతరం సేంద్రీయ వ్యవసాయం పైన గ్రామస్తులుకి వివరించారు. ఈ కార్యక్రమంలో డా. షేక్. సోఫియాకాంట్రాక్ట్ ఆచార్యులుడా. టి. సుమతి అసిస్టెంట్ ఆచార్యులుడా. జి. రాజేశ్వరి అసిస్టెంట్ ఆచార్యులుడా. ఎన్. వినోద్ కుమార్ అసిస్టెంట్ ఆచార్యులుడా.కె. లలితా కదిరి అసోసియేట్ ఆచార్యులు డా. ఎమ్. సునీల్ కుమార్ అసిస్టెంట్ ఆచార్యులు మరియు ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించండి-ఎమ్మెల్యే ఆదేశాలు

**ఎమ్మిగనూరు, నవంబర్, 13,(రిపబ్లిక్ న్యూస్ )**పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ డాక్టర్ ఆది నాగేషును, ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల సర్పంచ్ బాషా, గోపాల తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు అండగా భోళాశంకర్ సేవా సమితి.

**ఓబులవారిపల్లి నవంబర్ 13 ప్రజా రిపబ్లిక్ న్యూస్.**

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలంలో నిరుపేద కుటుంబీకురాలైన షేక్ ఫాతిమాకి, ఒక ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయిన ఆమె కుమారుడు కుటుంబానికి భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మండల నాగేంద్ర ఆధ్వర్యంలో గురువారం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చడానికి శివ పరమాత్మని ఆశీస్సులతో భోళా శంకర్ సేవాసమితి ద్వారా నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు ఇదే కోవలో గురువారం ఎన్నారై మండల పాలకొండ్రాయుడు దాతృత్వంతో భోళా శంకర్ సేవా సమితి ద్వారా పట్టణంలోని పలు నిరుపేద కుటుంబాలకు కూడా పూట గడవడమే కష్టమవుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న భోళా శంకర్




సేవా సమితి అధ్యక్షులు, సభ్యులు కలిసి ఆ నిరుపేద కుటుంబాలకి నిత్యవసర వస్తువులు మరియు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు ఎన్ఆర్ఐ మండల పాలకొండ్రాయుడు దాతృత్వంతో మన సేవా సమితి ద్వారా ఆ నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు, బియ్యం పంపిణీ చేయడం వల్ల మనస్తృప్తిగా ఉందని, అలాగే మేము చేసేటువంటి సహాయ కార్యక్రమాలకు దాతృత్వం చేస్తున్న దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని, ఇదేవిధంగా రైల్వే కోడూరు మండలంలో నిరుపేద కుటుంబీకులకు సహాయ సహకారాలు అందించాలన్న సంకల్పం ఎవరికైనా కలిగితే మీరు స్వయంగా అయినా చేయగలరు లేనిపక్షంలో మన సేవా సమితి ద్వారా చేస్తామని ఈ సందర్భంగా దాతలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బోలా శంకర్ సేవాసమితి సభ్యులు సిహెచ్ రమేష్, ఉత్తరాది శివకుమార్, వాసా బాబు, పోలశెట్టి రాజేశ్వరి, కొప్పాల శంకరయ్య, మల్లెల మణి, మహంకాళి సుబ్రమణ్యం, పెనుగొండ సుబ్బరాయుడు, యనమాల చైతన్య, శేఖర్, యనమల రత్తయ్య, కంభంపాటి వెంకటరమణ, టంగుటూరి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

## తేలుకాటుతో విద్యార్థిని మృతి



**ఎమ్మిగనూరు, నవంబర్, 13(,రిపబ్లిక్ న్యూస్):**కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె గ్రామంలో విషాద సంఘటన చోటు చేసుకుంది.గురువారం గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని కురువ సరస్వతి (13) తేలుకాటుతో మృతి చెందింది. పత్తి పొలంలో పనిచేస్తుండగా తేలుకాటుకు గురైన సరస్వతికి తల్లిదండ్రులు స్థానికంగా నాటు వైద్యం చేయించి, ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించింది. మరణించిన విద్యార్థిని కుటుంబానికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. గ్రామ నాయకులు సంతాపం తెలిపారు.

## ఘనంగా మండల కమిటీల ప్రమాణస్వీకారాలు



**ఎమ్మిగనూరు, నవంబర్, 13,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలం మరియు పట్టణ క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు, మండల కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో టీడీపీ జెండాను ఆవిష్కరించి, స్వర్గీయ ఎన్టీఆర్ గారు మరియు బి.వి. మోహన్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు.తదుపరి, మూడు మండలాల మరియు పట్టణ నూతన క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు, మండల కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానించగా, కార్యక్రమం అనంతరం కేకు కట్ చేసి ఉత్సాహంగా వేడుకలు జరిపారు.అలాగే, పార్టీ కోసం కృషి చేసిన ఎమ్మిగనూరు మండల సెక్రటరీ చెన్నారెడ్డి మరియు పట్టణ యూనిట్ కన్వీనర్ బి. రామాంజనేయులు మృతికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించి, రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోడుమూరులో టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం ఘనంగా

### పార్టీ పటిష్ఠతకు కొత్త దిశగా ముందడుగు : ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 13)**

తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కోడుమూరు నియోజకవర్గంలో టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, కేడీసీసీబీ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కోడుమూరు మండల కేంద్రంలోని స్నేహ వినాయక ఫంక్షన్ హాల్‌లో జరిగింది.

ఈ సందర్భంగా ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి పార్టీ జెండాను ఆవిష్కరించి, కొత్తగా ఎన్నికైన నాలుగు మండలాల అధ్యక్షులు, గూడూరు%-%కోడుమూరు టౌన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు.

తదుపరి ప్రసంగంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంలో ఈ కమిటీలే కేంద్రీయ బలంగా నిలవాలి. ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేసి, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి చేర్చాలి," అని పిలుపునిచ్చారు.

ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై వైకాపా దుష్ప్రచారాన్ని ఎదుర్కొని, టీడీపీనే నిజమైన ప్రత్యామ్నాయం అని ప్రజలకు చాటాలని సూచించారు.

కార్యక్రమంలో నియోజకవర్గ, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. నూతన కమిటీల ఏర్పాటుతో కోడుమూరు నియోజకవర్గంలో టీడీపీకి కొత్త ఉత్సాహం నెలకొంది.



# ఆధ్యాత్మిక కేంద్రంలో చిల్డ్రన్ పార్క్ ప్రారంభం

### జోయాలుకాస్ సౌజన్యంతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు -కోటి 20 లక్షల నిధులతో సుందరమైన చిల్డ్రన్ పార్క్ -ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవ

**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, నవంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**

ప్రపంచ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం భగవాన్ సత్య సాయిబాబా నడయాడిన పుట్టపర్తిలో శతజయంతి ఉత్సవాలకు దే దివ్య ప్రమాణంగా దీపకాంతులతో విరాజుల్లుతుంది. ఈ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా జయాలుకాస్ వారు తమ వంతుగా కోటి 20 లక్షలతో పుట్టపర్తిలో పార్కు నిర్మాణం చేపట్టి గురువారం ప్రారంభోత్సవానికి జోయాలుకాస్ మేనేజింగ్ ట్రస్ట్ జోలి జోయాలుకాస్ ప్రత్యేక హెలిపాడ్ లో పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్న జోలికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రశాంత్ నిలయంలోని సత్యసాయిబాబా మహా సమాధిని దర్శించుకున్నారు. నవంబర్ 23న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పుట్టినరోజు గ్రాండ్ సెంచరీ సెలబ్రేషన్స్ సన్నాహాల్లో భాగంగా పుట్టపర్తిలో అద్భుతమైన శ్రీ సత్యసాయి పార్క్ ప్రారంభించారు. ఈ ఉద్యానవనం జోయలుక్కాస్ గ్రూప్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) చొరవ, దీనిని జోయలుక్కాస్ ఫౌండేషన్ అమలు చేసింది. మొత్తం పెట్టుబడి రూ.1.20 కోట్లు. పార్కును జాలీ జాయ్ అలుక్కాస్, జోయలుక్కాస్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,సత్యసాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్, లు చిత్రావతి నదీ తీరాన సత్యసాయి పార్కును ప్రారంభించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిమాట్లాడుతూ సత్య సాయి బాబా తన సేవాస్ఫూర్తితో విద్య వైద్యము త్రాగునీరు పేదలకు అందించారని ఆయన సేవలు మరవరానివని. శత జయంతి





ఉత్సవాలలో పుట్టపర్తికు వచ్చే భక్తులకు ఈ చిత్రావతి నది తీరాన అందంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ పార్క్ ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలియజేశారు.

### పర్యాటకులకు మంచి అనుభూతి

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మాట్లాడుతూ సత్య సాయి బాబా లవ్ ఆల్ సర్వాల్ అనే నినాదంతో ప్రపంచ మానవాళికి ప్రేమ స్వరూపుడై భక్తుల మదిలో నిలిచి ఉంటారని పుట్టపర్తికి వచ్చే భక్తులకు ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలను సమకూర్చమని బాబా శతజయంతి వేడుకలకు దేశ విదేశాల నుంచి పుట్టపర్తికి భక్తులు వస్తారని అలాంటి సందర్భంలో జోయాలుకాస్ వారు ఇక్కడ పార్కును ఏర్పాటు చేయడం ఎంతో అభినందనని పుట్టపర్తికి వచ్చే పర్యాటకులకు ఈ పార్క్ మంచి అనుభూతినిస్తుందని తెలియజేశారు,

### ఆహ్లాదకరమైన ప్రదేశంలో పార్కులు

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధుర రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నా అభ్యర్థన మేరకు రాష్ట్ర పండుగగా గుర్తించి అన్ని సదుపాయాలు సమకూర్చడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. సత్య సాయి బాబా తన బోధనలతో ప్రపంచ దేశాలను పుట్టపర్తి వైపు చూసేలా చేశారని ఆయన అందించిన డివైన్ లవ్ సేవాస్ఫూర్తి ప్రేమతత్వము ప్రతి ఒక్కరి మధ్యలో నిలిచిపోయాయన్నారు. బాబా చూపిన బాటలోనే పుట్టపర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. అడిగిన వెంటనే జాలుకాస్ వారు కోటి 20 లక్షలతో చిత్రావతి నది ఒడ్డున మంచి ఆహ్లాదకరమైన ప్రదేశంలో పార్కులు ప్రారంభించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. జయాలుకాస్ ప్రతినిధులకు సత్యసాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

### సురక్షితమైన పరికరాలతో పిల్లల ఆట స్థలం

జోయాలుకాస్ అధినేత జాలి జోయాలుకాస్ మేనేజింగ్ ఫౌండేషన్ జోయలుక్కాస్ ఫౌండేషన్ మాట్లాడుతూ పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయిబాబా నడియాడిన చిత్రావతి నది తీరాన కొత్తగా ప్రారంభించిన ఈ పార్క్ ఆధునిక వినోద, పర్యావరణ అనుకూల సౌకర్యాలు వంటి లష్ గార్డెన్స్, చెట్లతో కప్పబడిన నడక మార్గాలు, సురక్షితమైన పరికరాలతో పిల్లల ఆట స్థలం, ఓపెన్-ఎయిర్ జిమ్ తో జాగింగ్, సైక్లింగ్ ట్రాక్ లు, యోగా పెవిలియన్, అడ్వెంచర్ జోన్, వాటర్ ఫౌంటెన్ ప్లాజా,



ధ్యాన మూలలు, షేడెడ్ సీటింగ్ ప్రాంతాలు. స్మార్ట్, స్థిరమైన లక్షణాలలో సౌరశక్తితో నడిచే లైటింగ్ , సమర్థవంతమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థ ఉన్నాయి.ఈ అర్థవంతమైన చొరవ ద్వారా జోయలుక్కాస్ ఫౌండేషన్ ఆరోగ్య సంరక్షణ, విద్య, సమాజ సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సాధికారత పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు, శారీరక శ్రేయస్సు, విశ్రాంతి, సమాజ సామరస్యాన్ని ప్రోత్సహించే సురక్షితమైన, స్వచ్ఛమైన, స్ఫూర్తిదాయకమైన వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో ఉందన్నారు. శ్రీ సత్యసాయి పార్క్ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా యొక్క దైవిక వారసత్వానికి శాశ్వత నివాళిగా నిలుస్తుందినీ, ఇది రాబోయే తరాలకు ప్రేమ, సేవ స్థిరత్వాన్ని సూచిస్తుందన్నారు.



# ప్రథమ నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

## నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు.







**నంద్యాల బ్యూరో, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల పట్టణంలోని ప్రథమ నందీశ్వర దేవస్థానంలో నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు దంపతులు గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు దంపతులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం చేసి శాలువా తో సన్మానించారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు మనోహర్ బాల లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దేశపూర్వకంగానే మాజీ కౌన్సిలర్ ఇంటి ముందు నిరసన

### - 13మందిని తహసిల్దార్ ముందు బైండోవర్ చేసిన పోలీసులు

**మెట్టుపల్లి:-నవంబర్ 13, రిపబ్లిక్ న్యూస్:-**గత నెలలో అక్టోబర్ 11న13 మంది ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు మాజీ కౌన్సిలర్ ఇంటి ముందు రోడ్డు నిర్బంధించి ఇంట్లోకి చొరబడి నేను ఇంట్లో లేని సమయంలో ఆందోళన చేపట్టి మా ఇంటి మహిళలపై దురుసుగా మాట్లాడుతూ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారని మాజీ 23 వ వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టి వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టగా ట్రాక్టర్ డ్రైవర్లు,యజమానులు మేము మొరం తరలిస్తుంటే ఆ ప్రాంత రైతులందరితో కలిసి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాడని ఉద్దేశపూర్వకంగానే ఆందోళన చేపట్టడం మాది తప్పేని పోలీసుల ముందు తప్పు ఒప్పుకున్నారు,దీంతో పోలీసు అధికారులు తహసిల్దార్ ముందు నవంబర్ 11న 13మంది వ్యక్తులు అయ్యప్ప గుడి ఏరియాకి చెందిన ఇరుగదిండ్ల వెంకటేష్,రాపాని భీమయ్య,రాపాని నరసయ్య, ఇరగదిండ్ల లక్ష్మణ్, మక్కల శంకర్, పిట్ల సాయి, రాపాని సురేష్,మాక్కల మహదేవ్, ఇరగదిండ్ల రాములు, దారంగుల్ నవీన్, రాపన్ తిమ్మన్న, పల్లపు ఉపేందర్, పల్లపు సంతోష్ లను తాసిల్దార్ నందు వీరిని బైండోవర్ చేయడం జరిగిందని వీరిని మొదటి తప్పుగా భావించి మరోసారి ఇలాంటి తప్పులు పునర్వృతం అయితే ఐదు లక్షల జరిమానా విధించబడును హెచ్చరించారని తెలిపారు.

# గోస్పాడు, రేవనూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

గ్రేవ్, పెండింగ్ కేసులు పరిశీలన

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్వయంగా వాహన తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని పలు సూచనలు







**నంద్యాల క్రైం, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ గురువారం గోస్పాడు, రేవనూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి చట్టపరిధిలో వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రేవ్, పెండింగ్ కేసుల పరిశీలించి పెండింగ్ గల కారణాలపై ఆరా తీశారు. కేసుల దర్యాప్తు వేగవంతానికి పలు సూచనలను జారీ చేయడం జరిగింది. ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెంచాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాలన్నారు. జిల్లావ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతిరోజు పోలీస్ అధికారులు నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో స్వయంగా ఎస్పీ పాల్గొని రేవనూరు పోలీస్ స్టేషన్ నందు వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు తెలియజేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పనితీరును స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లను వాటి పనితీరును పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది.

# 600మి రన్నింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ సాయి చైతన్య విద్యార్థిని టీ. వెన్నెల

**మెట్టుపల్లి:- నవంబర్ 13, రిపబ్లిక్ న్యూస్:-**
జగిత్యాల జిల్లా మెట్పల్లి లోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్ విద్యార్థిని టీ వెన్నెల 8%ష్ట్ర% క్లాస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ ఐ 600 మి రన్నింగ్ పోటీ విభాగం లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నందున వెన్నెలను కరస్పాండెంట్ కే గంగారెడ్డి ప్రిన్సిపల్ అనిల్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల పోటీలో తగు స్వేచ్ఛ ఇచ్చి వారిని ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు చేరేలా వారు ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.



# విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన

## వేలాదిమందికి ఉద్యోగావకాశాలు వస్తాయని వెల్లడి

విశాఖపట్నం,**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** : విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైరెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ద్వారా 430మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. విశాఖ యూనిట్‌పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి.. 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బైరెడ్డి వెల్లడించారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్స్‌లెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది. 3 దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టి, 2వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ చేపట్టనుంది.

# మైనర్ డ్రైవింగ్ వలన ప్రమాదాలను అరికట్టడం, ప్రజలలో రోడ్డు భద్రతా అవగాహనను పెంపొందించడమే లక్ష్యం

**నంద్యాల జిల్లాలో ఇప్పటివరకు 607 మైనర్ల కు జరిమాన విధింపు**

**మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు, సంరక్షకులే బాధ్యత వహించాలి**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**







**నంద్యాల క్రైం, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** మైనర్ డ్రైవింగ్ వలన ప్రమాదాలను అరికట్టడం, ప్రజలలో రోడ్డు భద్రతా అవగాహన కలిపించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది ప్రతి ఆదివారం స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహిస్తున్నారు. నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ ల పరిదులలో అన్ని ప్రధాన జంక్షన్లు, స్కూల్ జోన్‌లు, నివాస ప్రాంతాలలో ఈ డ్రైవ్‌లు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల సమయంలో, ద్విచక్ర వాహనాలు తేలికపాటి మోటారు వాహనాలను నడుపుతున్న మైనర్ రైడర్లు, డ్రైవర్లను గుర్తించడంపై దృష్టి సారించారు. జనవరి 2025 నుండి ఇప్పటి వరకు (12.11.2025) మైనర్ డ్రైవర్లు, రైడర్లపై రూ.30,35,000/- జరిమానాతో మొత్తం 607 కేసులు నమోదు చేయబడ్డాయి.ఇందులో నంద్యాల ట్రాఫిక్ పోలీసు అదికారులు మైనర్లకు/వారి తల్లిదండ్రులకు అదికంగా కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు జరిమానాలు విదించడం జరిగింది.

ఈ సంధర్భంగా పోలీసు అదికారులు మైనర్ల తల్లిదండ్రులు, సంరక్షకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. కౌన్సెలింగ్ సెషన్‌లు మైనర్‌లను డ్రైవింగ్ చేయడానికి అనుమతించడం వల్ల కలిగే చట్టపరమైన చిక్కులు, రహదారి భద్రతా ప్రమాదాల గురించి తెలియజేయడం జరిగింది. ఇవి మళ్ళీ పునరావృతం కాకుండా ఉండటానికి విద్యా సంస్థల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అవగాహన కల్పించడానికి ముఖ్యమైన జంక్షన్లు, పాఠశాల ప్రాంగణాలలో బ్యానర్లు, పోస్టర్‌లను ప్రదర్శించారు. మోటారు వాహన చట్టం ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే 5000/- జరిమాన విధించడం జరుగుతుందన్నారు.

రోడ్డు క్రమశిక్షణ, తల్లిదండ్రుల బాధ్యతను మెరుగుపరచడానికి ఈ చొరవ దోహదపడింది. నంద్యాల ట్రాఫిక్ పోలీసుల నిరంతర కార్యకలాపంగా అమలు, అవగాహన డ్రైవ్‌లు కొనసాగుతాయి. పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో తదుపరి కౌన్సెలింగ్ సెషన్‌లను ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రచారాన్ని నంద్యాల జిల్లా వ్యాప్తంగా మరింతగా విస్తరించనున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం జరుగుతూ ఉంటాయి. కావున ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని కోరుకోవడం తోపాటు ఇవన్నీ ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా రక్షణ కోసమేనని గుర్తించి పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలుకానుంది.

# పూణె-బెంగుళూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొన్న కంటెయినర్

## దాదాపు 9మంది మృతి చెందినట్లు సమాచారం

ముంబై,**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** :మహారాష్ట్రలో పుణెళి – బెంగళూరు జాతీయ రహదారిలోని నవలే వంతెనపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్.. ఎదురుగా వస్తున్న వాహనాలను వేగంగా ఢీ కొట్టంది. ఆ వెంటనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అనంతరం క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్యధిక వేగంతో వస్తున్న కంటైనర్ ట్రక్.. నియంత్రణ కోల్పోయిందని పోలీసులు తెలిపారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదంలో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు.. రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# జనసేన ఎమ్మెల్యే కుమార్తె వివాహ వేడుకకు హాజరైన మంత్రి లోకేశ్

అనకాపల్లి **నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకుడు కొణతాల రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ బంధంతో ఒక్కటైన లక్ష్మీ రమ్య, అనంత్ బాబు దంపతులకు మంత్రి లోకేశ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పలువురు టీడీపీ నాయకులు కూడా పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ప్రస్తుతం నారా లోకేశ్ సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం విశాఖలో ఉన్నారు. సీఐఐ సదస్సు నవంబరు 14, 15 తేదీల్లో జరగనుంది.



భయం "గుప్పిట్లో"

పసి "ప్రాణం"

వాహనదారులు

"ఇంత" నిర్లక్ష్యమా

విధి "నిర్వహణ"లో ట్రాఫిక్ పోలీసులు "అలసత్వం"

ట్రాఫిక్ డిఎస్పి చర్యలు చేపట్టేనా...?

# ఆ పసి బిడ్డలకు "రక్షణ" లేని ప్రయాణం






**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**

ఓ తల్లి నవమాసాలు మోస్తూ.. తన బిడ్డని కంటికి రెప్పలా కాపాడుకొని జన్మనిస్తుంది. ఆ నవ మాసాలలో తన బిడ్డ తనను కాళ్లతో తంతునప్పుడు ఆమె ఆనందానికి అవధులు ఉండవు. ఆమె తన కడుపుపై చేయి వేసుకుని తన బిడ్డ కదిలికలకు తన సంతోషాన్ని భర్తతో సహా కుటుంబంతో పంచుకుంటుంది. అలా కుటుంబంలో ఎంతో సంతోషకరమైన రోజులు నిలువెత్తు వెల్లువిరుస్తాయి. దీంతో ఆ కుటుంబం తన ఇంటిలో ఓ మహారాణి లేదా ఓ మహారాజు పుట్టబోతోందనే సంతోషంలో మునికి తేలుతారు. 9 నెలలు ఆమె తన కడుపున మూసి ఓ పండంటి బిడ్డకు జన్మనిస్తుంది. ఆ కుటుంబం మొత్తం తన స్నేహితులు, బంధుమిత్రులు, సన్నిహితులతోఓ పండుగను చేసుకుంటుంది. ఇలా ఎంతో సంతోషకరమైన ఆ కుటుంబంలో వారి ఆనందానికి హద్దులు ఉండవు. అలాంటిది 9 నెలలు మోసి, కని పెంచిన బిడ్డను ఆ కుటుంబంలోని వ్యక్తులే అయినప్పటికీ ఇంత నిర్లక్ష్యంగా ద్విచక్ర ప్రయాణాలలో ఆ పసి బిడ్డను "రక్షణ" లేకుండా తీసుకపోవడం ఎంతవరకు సమంజసం.

## ఓ కుటుంబ పెద్దలారా మీరైనా తెలియజేయండి

వాస్తవంగా పసిబిడ్డలకు ఏదైనా జబ్బు వస్తే ఆసుపత్రులకు ఆ బిడ్డలను తీసుకువెళ్లే ప్రయాణంలో ద్విచక్ర వాహనదారులు జాగ్రత్తలు పాటించండి. ఆ పసి బిడ్డలకు "రక్షణ" గా "బేబీ బ్యాగు"లను తొడిగి ప్రయాణాలలో తీసుకెళ్లండి. వాహనాల్లో వెనక కూర్చున్న వ్యక్తులు ఒక చేత్తో బిడ్డను పట్టుకొని మరొకచేతో ద్విచక్ర వాహన ఇనుప చువ్వను పట్టుకొని ప్రయాణం చేయడం ప్రమాదాలకు కారణమవ్వదా.. అందులో భాగంగా వెనక పసిబిడ్డతో కూర్చున్న వ్యక్తిని కూడా దృష్టిలో ఉంచుకొని వాహనదారులు ప్రయాణాన్ని కొనసాగాల్సి ఉంది.

కుటుంబ వ్యక్తులు పసిబిడ్డలను తీసుకు వెళ్లేటప్పుడు ఆ ఆ బిడ్డను జాగ్రత్తగా తీసుకువెళ్లాలి. యువకులు అధిక శబ్దాలతో తమ వాహనాలను నడుపుతుంటారు. కొన్ని ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు అధిక శబ్దాలతో కూడినవి ఉంటాయి. ఈ శబ్దాలకు పిల్లలు భయపడేవడమే కాక వారికి అనేక రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఒక్కోసారి ప్రమాదవశాత్తు ఆ శబ్దాలకు "హార్ట్ ఎటాక్" వచ్చే అవకాశం ఉంది. వీటిని వాహనదారులు దృష్టిలో పెట్టుకుని వీలైనంతవరకు పసిబిడ్డలను ద్విచక్ర వాహనాలలో తీసుకురావడం ఆపివేయడం ఉత్తమం. దీంతో కుటుంబ పెద్దలారా మీరైనా మీ కుటుంబ సభ్యులకు తెలియజేయండి. పసిబిడ్డల ప్రాణాలను కాపాడండి.

## యువకులు బుల్లెట్ శబ్దాలతో ఇష్టసారం

ద్విచక్ర వాహనదారుల్లో పసిబిడ్డలకు రక్షణ లేకుండా తమ ప్రయాణంలో వెంటబెట్టుకొని వెళ్తున్నారు. ఆ పసిబిడ్డల ప్రయాణాన్ని ట్రాఫిక్ పోలీసులు ఆపలేకున్నారు. ద్విచక్ర వాహనదారులు పసిబిడ్డలను నిర్లక్ష్యంతో ప్రయాణాన్ని కొనసాగిస్తున్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు చోద్యం చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనదారుల ప్రయాణాల్లో పసిబిడ్డల ప్రయాణం ప్రమాదకరమే. నగరంలో కొందరు యువకులు బుల్లెట్ శబ్దాలతో ఇష్టసారంగా నడుపుతున్నారు. ఆ శబ్దాలకు పసిబిడ్డలు భయపడి పోతున్నారు.ఆ భయంతో వారికి ప్రమాదకర జబ్బులు వచ్చే అవకాశం ఉంది. అందులో భాగంగా పసిబిడ్డలతో ప్రయాణం చేస్తున్నప్పుడు వాహనదారులు తమ ప్రయాణాల్లో మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఇలా ప్రయాణాన్ని కొనసాగించేటప్పుడు

ప్రమాదవశాత్తు జరగరాని సంఘటన ఏదైనా జరిగితే... ఆ పసిబిడ్డల ప్రాణాలకు దిక్కెవరు. నవ మాసాలు మోసి కన్న "తల్లుల"కు కడుపు శోకం మిగిలిస్తారు. దీనివల్ల ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకుంటాయి. నష్టపోయిన ఆ కుటుంబం మొత్తం జీవితకాలంలో కోలుకునే పరిస్థితి ఉండదు. ప్రమాదాలు జరగకముందే వాహనదారులు మేల్కొనాలి. ట్రాఫిక్ పోలీసులు వీటిని నియంత్రించాలి. ఇవేవీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తూ కేవలం ట్రాఫిక్ పోలీసులు విధులకు మాత్రమే అంకితమయ్యారు. వాహనదారులకు చలాన్లు విధించే వాటిలో ఉన్న ఉత్సాహం, ఆత్రుత ద్విచక్ర వాహనదారుల్లో

పసిబిడ్డల ప్రయాణాన్ని నియంత్రించాల్సిన విషయంలో శ్రద్ధ చూపలేకపోతున్నారు. దీంతో ట్రాఫిక్ పోలీసులు ప్రమాదాలు జరగకముందే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవేవీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్న కొందరు ట్రాఫిక్ పోలీసులపై ట్రాఫిక్ డిఎస్పీ చర్యలు తీసుకోవాల్సి ఉంది. కేవలం విధి నిర్వహణలో ఉండి

డ్యూటీలకే పరిమితమైన అధికారులపై ట్రాఫిక్ డిఎస్పి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విధి నిర్వహణలో పోలీసులు అలసత్వం వీడాలి.

## ఫోన్లో మాట్లాడుతూ నిర్లక్ష్యం

ప్రయాణాలలో ద్విచక్ర వాహనదారులు ఫోన్ మాట్లాడవలసి వచ్చినప్పుడు తమ వాహనాన్ని ఆపి పూర్తిగా మాట్లాడిన తర్వాతనే తిరిగి ప్రయాణాన్ని కొనసాగించాల్సి ఉంది. ఇవేవీ తమకు పట్టనట్లు వాహన ప్రయాణం కొనసాగిస్తూ ఫోన్లో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా తమ వాహనాలను నడుపుతున్నారు. ఇలా వాహనం నడుపుతూ మాట్లాడేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వాహనదారులు వీటిని గమనించి తమ ప్రయాణాలలో మొబైల్ వాడకాన్ని వీలైనంతవరకు తగ్గించాల్సి ఉంది. వాహనదారులు మొబైల్ ఫోన్ మాట్లాడుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తూనే ఉన్నప్పటికీ వీటిపై ట్రాఫిక్ పోలీసులు నగరంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రమాదాలు జరిగిన తర్వాత నష్టపోయేది ఆ ప్రమాదానికి గురైన కుటుంబాలే తప్ప.... ట్రాఫిక్ పోలీసుల కుటుంబాలు కాదు కదా.... ఎవరిదైనా ప్రాణమే కదా... మరి పోలీసులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో ... అర్థం కాని పరిస్థితి నగరంలో ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు విధులు ఇంత నిర్లక్ష్యమా... ప్రజల ప్రాణాలకు రక్షణ లేదా... ఇదా మన ట్రాఫిక్ పోలీసు వ్యవస్థ.



## మార్పు కోసం ఓ ప్రయత్నం... "రిపబ్లిక్" కథనం

నిత్యం ఏదో ఒక సంఘటన మన హృదయాలను కదిలిస్తుంది. హృదయ విదాకర ఘటనలను చూసినప్పుడు లేదా విన్నప్పుడు మాత్రమే బాధ పడుతాం. తిరిగి ఎవరి పనులలో వారు బిజీగా ఉంటాం. చూసినప్పుడు అయ్యో పాపం అంటాం. విన్నప్పుడు అయ్యో పాపం అంటాం... కానీ ఆ చూడక మునుపు... వినక మునుపు... మనమే ఓ ప్రయత్నం చేస్తే... ఆ సంఘటనకు ముగింపు కాదా.. అన్నది నగ్న సత్యం.. ఇలా నగరంలో అనేక చోట్ల పసిపిల్లలతో వాహనదారులు ప్రయాణం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం నగరంలో ఉదయం 7.10 గంటలకు సాయి నగర్ మొదటి క్రాస్ సి.ఎస్.ఐ చర్చి ముందు "రిపబ్లిక్" న్యూస్ ఈ దృశ్యాన్ని కెమెరాతో క్లిక్ మనిపించింది.

## ట్రాఫిక్ డిఎస్పి చొరవ చూపేనా

అందులో భాగంగా ట్రాఫిక్ డిఎస్పి చిన్నపిల్లలను ప్రయాణం చేస్తున్న వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చర్యలు చేపట్టాలి. ట్రాఫిక్ పోలీసులు, ట్రాఫిక్ డిఎస్పి శాఖ ఆ దిశగా అడుగులేసి నియంత్రించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ట్రాఫిక్ డిఎస్పి చొరవ చూపి ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రకారం ద్విచక్ర వాహనాలలో పసిపిల్లలతో రాయనాలు చేస్తున్న వాహనదారులను నియంత్రించాల్సి ఉంది. నగరంలో ట్రాఫిక్ డిఎస్పి ఏ మేరకు చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.



# కుందూ పాత వంతెన పునరుద్ధరణ పనులు ప్రారంభించాం

### నూతన వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నాం

### రాకపోకలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక చర్యలు చేపట్టాం

**నంద్యాల బ్యూరో, నవంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**
కుందూ నది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని పాత కుందు నది వంతెన ప్రస్తుత స్థితిని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఆర్డిఓ విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ శేషన్నలతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ



కుందూ నది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికే నూతన వంతెన నిర్మాణానికి భూసేకరణ నిధులు విడుదల చేసిందన్నారు. కొత్త వంతెన పూర్తవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని... అంతవరకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పాత వంతెనను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం వంతెన సామర్థ్యాన్ని పెంచేందుకు బిటుమినస్ (బిటి) లేయర్ వేసి, వంతెనకు ఇరువైపులా ఇనుప రైలింగులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ పనులు వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. వంతెన దృఢతను దృష్టిలో ఉంచుకుని, తాత్కాలికంగా స్కూల్ బస్సులు, అంబులెన్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, రైతుల ట్రాక్టర్లు మాత్రమే ఈ వంతెన మీద వెళ్లేలా అనుమతిస్తామన్నారు. భారీ వాహనాలను మళ్లించే చర్యలు ఇప్పటికే ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు. కొత్త వంతెన పనులు పూర్తి అయ్యేంత వరకు పాత వంతెన వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అధికారులు సూచించిన నియమాలను తప్పక పాటించాలని కలెక్టర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.అంతకుముందు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ ప్రభుత్వ కార్యాలయ అవసరమైన కొత్త కార్యాలయ భవనాల నిర్మాణం కోసం ఆ స్థలాలను ఉపయోగించే అవకాశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# ఉపాధి హామీ పనుల్లో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలి

### కంపోస్ట్ పిట్స్, సోక్ పిట్స్ పై ప్రత్యేక దృష్టి సారించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన అన్ని లక్ష్యాలను వంద శాతం సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ పనుల పురోగతిపై ఏపీఓలు, ఏపిడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



కలెక్టరేట్ నుంచి ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ నుండి డ్వామా పిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని విభాగాల్లో ఉపాధి హామీ పనులు ముందంజలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో యావరేజ్ వేజ్ రేట్ పెరగడానికి హౌసింగ్, హార్టికల్చర్, సోక్ పిట్స్ వంటి పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తపల్లి, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ మండలాలు తక్కువ శాతం పురోగతి సాధించాయని పేర్కొన్నారు. ప్రతి మండలంలో కనీసం వెయ్యి కుటుంబాలకు వంద రోజులు ఉపాధి కల్పిస్తే జిల్లాకు కేటాయించిన మొత్తం లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. పల్లె పండుగ పనులలో భాగంగా గోకులం, సోక్ పిట్స్ వంటి పనుల్లో ఉయ్యాలవాడ, కొత్తపల్లి, ఆళ్లగడ్డ, సిరివెళ్ల మండలాలు తక్కువ పురోగతి సాధించాయని, పురోగతి లేని మండలాలపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాకు 59 వేల కంపోస్ట్ పిట్స్ లక్ష్యం కేటాయించగా ఇప్పటివరకు కేవలం 5 వేల పిట్స్ మాత్రమే పూర్తి అయ్యాయని తెలిపారు. ఇందులో డోన్, ప్యాపిలి, కొలిమిగుండ్ల, రుద్రవరం, కొత్తపల్లి, నందికొట్కూరు, ఆత్మకూరు మండలాలు వెనుకబడ్డాయని పేర్కొన్నారు. హార్టికల్చర్ పనుల్లో కూడా కేటాయించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# 72వ అఖిలభారత సహకార వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.




**నంద్యాల బ్యూరో, నవంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆవిష్కరించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా సహకార అధికారి రామాంజనేయులు,తదితర అధికారులు హాజరయ్యారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

# ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు

## మెదక్ జిల్లా అని అదనపు కలెక్టర్ నగేష్ -క్రీడాకారులకు ఫుట్బాల్ స్పోర్ట్స్ కిట్స్

## అందజేసిన దాత శ్రీ హర్ష సేవలను అభినందించిన అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)** పాఠశాల క్రీడా సమాఖ్య మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు నల్లగొండలో జరగనున్న %బా+ఖీ% రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొననున్న 17 సంవత్సరాలలోపు బాలబాలికల ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఫుట్బాల్ %నెఱం% గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా అని ,క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేసిన దాత ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ సర్వీసెస్ ఎం.డి హర్ష సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఫుట్బాల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఫుట్‌బాల్ పట్ల మీకున్న మక్కువ మైదానాన్ని మరింత ఉత్తేజపరుస్తూనే ఉండనివ్వండి! చివరి నిమిషంలో గెలిచిన గోల్‌తో ఉత్సాహంగా గడపాలని కోరుకుంటున్నాను! ఈ సంవత్సరం ఆనందం, విజయం మరియు ప్రేమతో హ్యాట్రిక్ సాధించండి! అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి విజయ, పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ నాగరాజు. పీడీలు జి మాధవరెడ్డి, జట్టు కోచ్ స్వాతి పాల్గొన్నారు.

# దాడులకు భయపడేది లేదు

# బోథ్ నియోజకవర్గం లో రౌడీయిజానికి చోటు లేదు...

## -ఇచ్చోడ మండల ఏ ఎం సి మార్కెట్ చైర్మన్ కుంరం. సత్యవతి కోటేశ్వర్.



**ఇచ్చోడ 13 నవంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో బుధవారం కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణి సందర్భంగా ప్రోటోకాల్ లేని వ్యక్తులు వేదిక పై కూర్చోవడం గురించి సంబంధిత అధికారులను అడిగితే కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడం హేయమైన చర్య అని, ఆ విషయానికి సంబందించి ఇచ్చోడ మండల ఏ ఎం సి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ లో బుధవారం జరిగిన కళ్యాణ లక్ష్మి, షాది బుధవారంముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ప్రోటోకాల్ కు సంబందించి కాంగ్రెస్ నాయకులు అధికారులను అడగగా అక్కడ లబ్ధిదారులు మహిళలు ఉన్నారన్న విషయం మర్చిపోయి కొంతమంది బిఆర్ ఎస్ నాయకులు ఏకంగా కుర్చీలు లేపి టేబుల్ లను తన్నుతూ కాంగ్రెస్ నాయకులపై దాడికి పాల్పడటం రౌడీల్లా వ్యవహరించడం సిగ్గు చేటని, ఇలాంటి వ్యక్తుల వలన రాజకీయనాయకులు అంటే ప్రజలు చీదరించుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇకనుండి బోథ్ నియోజకవర్గం లో రౌడీయిజాన్ని సాగనివ్వమని మరొక్క సారి ఇలాంటి దాడులకు పాల్పడితే ఇచ్చోడ మండలం కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని గ్రామాలలో కూడా తిరగనివ్వరిని హెచ్చరించారు.చేతనైతే అభివృద్ధి కి సహకరించండి కానీ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయకండి అని హితవు పలికారు. ఈ సందర్భంలో ఇచ్చోడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం. నారాయణ్ రెడ్డి, మరియు బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి. లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ మైనారిటీ చేర్మెన్.ముస్తఫా, పాక్స్ వైస్ ప్రెసిడెంట్ బద్దం. పురుషోత్తం రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునేశ్వర్. క్రాంతి కిరణ్, ఇచ్చోడ మండల్ మైనారిటీ అధ్యక్షులు షేక్. రషీద్, మాజీ ఎంపీటీసీ జహిద్, సీనియర్ నాయకులు మునేశ్వర్. కోటేష్, షేక్. మహబూబ్, మాజీత్ ఖాన్, మెస్రం.రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# న్యాయవాదుల నిరసన, విధుల బహిష్కరణ



**కోరుట్ల, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** నిర్మల్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాది పుట్ట అనిల్ కుమార్ పై పోలీస్ దాడిని నిరసిస్తూ కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దాడిని న్యాయవ్యవస్థపైనే దాడులుగా భావిస్తున్నామన్నారు. న్యాయ పరిరక్షణ, న్యాయవాదుల భద్రతకై అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో న్యాయవాదులపై దాడులు జరిగితే న్యాయవాదులమంతా ఏకమై పోరాడతారన్నారు. అవసరమైతే ప్రభుత్వం మెడలు వంచైనా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కొరకు ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇదే కార్యక్రమంలో ఇటీవల ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాల మౌన నివాళులు అర్పించగా, గాయపడిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజ శేఖర్, స్పోర్ట్స్ సెక్రటరీలు ఫసియుద్దీన్, సుతారి నవీన్ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కడకుంట్ల సదశివ రాజు, గోనే సదానంద్ నేత, చాప వందన, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాసభక్తుల రాజ శేఖర్, ఊరడి నరేందర్, లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్, సీనియర్ న్యాయవాదులు చాప కిషోర్, కొలుగూరి శ్రీపతిరావు, పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## డబ్బుల అక్కసు తో రాత్రి అయినా

# తెరచి ఉన్న జోగిపేట సబ్ రిజిస్టర్ ఆఫీస్







**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్ )** ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేట పట్టణంలో గల సబ్ రిజిస్టార్ ఆఫీసు ఉదయం 9:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండాల్సిన ఆఫీసు రాత్రి ఏడు గంటలవుతున్న సబ్ రిజిస్టార్ ఆఫీసు సిబ్బంది ఓపెన్ ఉండడం దాని వెనకాల పెద్ద కారణాలు ఉండవచ్చు అని పెద్ద అనుమానాలు వస్తున్నాయి తగు సమాచారం మేరకు డబ్బులు ఇస్తే కానీ ఫైల్ ముందుకు ఫోన్ అటువంటి పరిస్థితి ఉన్నది అని బలమైన కారణాలు ఉండడం చేతనే ఈ రాత్రికాల సమయం వరకు ఆఫీస్ ఓపెన్ ఉంచడం బలమైన కారణం ఉదయం నుంచి ఎంతోమంది రిజిస్ట్రేషన్ కోసం వస్తుంటారు కొంతమంది ఫైళ్లు పక్కనపెట్టి కొంతమంది ఉటా ఉటున రిజిస్ట్రేషన్లు అయితా ఉంటాయి అంటే చేతులు మారితే గీతలు గీయబడతాయి అనేది దీని అర్థం జిల్లా అధికారులు ఈ యొక్క జోగిపేటలో గల సబ్ రిజిస్టార్ ఆఫీసు వైపు ఒక చూపు చూడాలని అక్కడ జరుగుతున్నటువంటి పరిణామాలపై పర్యవేక్షణ చేసి ఆఫీసులో డబ్బులకు ఆశపడుతూ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను వెతికి తగు చర్యలు తీసుకోగలరని ప్రజలు కోరుకుంటున్నారు

## తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్)

# కోరుట్ల మండల నూతన కార్యవర్గం ఎన్నిక





**కోరుట్ల, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండల కేంద్రంలో బుధవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) మండల సర్వసభ్య సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి, రాష్ట్ర బాధ్యులు తూడూరి సతీష్ గౌడ్, ఎన్నికల పరిశీలకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోరుట్ల మండల టీఆర్టీఎఫ్ అధ్యక్షుడిగా మంచికట్ల లక్ష్మికాంతం, ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రావణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా గౌరి భూమేశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడు రావికంటి పవన్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఫసియొద్దీన్, మహిళా ప్రతినిధిగా. ఆడెపు సరళ, జిల్లా కౌన్సిలర్లు సత్యనారాయణ, తాడూరి రమేష్ బాబు, గంగుల రణధీర్, గోరుమంతుల మూర్తి, జి.శ్రీలలిత, కోరుట్ల రాజ్ కుమార్, ద్యావనపెల్లి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం అనంతరం, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంచికట్ల లక్ష్మికాంతం, గుండా శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) అన్నిటికంటే ముందంజలో ఉంటుందని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి 'హై జంప్' పోటీలకు

# 'మ్యాస్ట్రో' కళాశాల విద్యార్థి ఎంపిక



**కోరుట్ల, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని 'మ్యాస్ట్రో' జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుచున్న బత్తిని రసజ్ఞ ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన 'హై జంప్' అండర్ - 17 పోటీలలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ ఆకుల రాజేష్ గురువారం తెలిపారు. ఈ నెల 15,16 తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో బత్తిని రసజ్ఞ పాల్గొననున్నట్లు ఆకుల రాజేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బత్తిని రసజ్ఞను గురువారం కళాశాల చైర్మన్ ఆకుల రాజేష్, ఉపన్యాసక బృందం అభినందించి ఘనంగా సత్కరించారు. విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుటకు ఖర్చుల నిమిత్తం కళాశాల చైర్మన్ ఆకుల రాజేష్ 02 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

# కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయడం సిగ్గుచేటు

## -సోనాల మండలం కాంగ్రెస్ నాయకులు



**సోనాల 13 నవంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సునాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిన్న కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బోత్ రైతు వేదిక యందు బి ఆర్ ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ నాయకులపై దాడులు చేసిన సందర్భంగా గురువారం రోజు సోనాల మండల కాంగ్రెస్ నాయకులు సోనాల మండల కేంద్రంలో ప్రెస్ మీట్ లో ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుల పైన ఉసిగొలిపి దాడులు చేయించడం చాలా సిగ్గుచేటు అని, ఈ దాడుల వల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, ఇన్ని సంవత్సరాలలో ఇలా దాడులు చేసే సంస్కృతి బోత్ గడ్డపై లేదని కానీ బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అయిన తర్వాత ఈ సంస్కృతి పెరిగిపోతుందని, రాబోయే రోజుల్లో మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే , కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని తగిన బుద్ధి చెబుతారని, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల.రమేష్, పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి. అనిల్, సీనియర్ నాయకులు గాజుల.పోతన్న, కసిరే.పోతన్న,విజయ్ భాస్కర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు జుంగాల. భోజన్న, రామయి. రాము,పిఏసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, మాజీ సర్పంచ్ వినోద్, బలిరామ్, అమృత్ రావ్ పటేల్, సంతోష్ రెడ్డి, సాగర్, రాథోడ్ సురేష్, మాధవరావు పటేల్, ఆత్మ డైరెక్టర్ శ్రీధర్. ముండే, శ్రీనివాస్, బాలాజీ, సోమన్న, సంఘ పాల్, మహమూద్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమంగా మార్చిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వైఖరిని ఖండిస్తున్నాం: షేక్. ఇమామ్.



**సిరికొండ 13 నవంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకోవడం పట్ల సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్. ఇమామ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రోటోకాల్ ఉన్న నాయకులను పిలవకుండా, ప్రోటోకాల్ లేని వ్యక్తులను వేదికపై కూర్చోబెట్టడం పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమంగా మార్చిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వైఖరిని ఆయన ఖండించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన దౌర్జన్యాలు, అధికార దుర్వినియోగాలు ఇక కాంగ్రెస్ ప్రజా పాలనలో వాటికి చోటు ఉండదని షేక్. ఇమామ్ స్పష్టం చేశారు.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ లేని వ్యక్తులు వేదికపై ఉండకూడదని ప్రశ్నించిన మా దళిత ముద్దుబిడ్డ పసుల. చంటిపై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రానున్న రోజులలో మా దళిత బహుజన ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బగునూరే.మాధవ్ పటేల్, కుర్మ.సదానందం, మద్దెల. శ్రీనివాస్, కానిందే. విజయ్, జింక. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ్ పూర్ లో గాలిటీకాలు ఇస్తున్న పశువైద్య శాఖ అధికారి అశోక్



**రాయికల్ పట్టణం, నవంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం పూర్తి గిరిజన గ్రామము జగనాథ్ పూర్ గ్రామంలో పశు వైద్యధికారి అశోక్ మరియు పశు వైద్య శాఖ సిబంది ఇంటింటికి వెళ్లి పశువులకు గాలి టీకాలు వేస్తూ మరియు పశువుల పోషణకు తాగు జాగ్రత్తలు తెలిపారు ఈ కార్యక్రమం లో సిబ్బంది నాగరాజు మహమ్మద్ అబ్దుల్ కాలీద్ గ్రామ నాయకులు జగద్గుణాత్పూర్ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ఆత్రం విజయ భీరసావు తదితరులు పాల్గొన్నారు

## అలియా నాయక్ తండలో బాల్యవిహాలపై చర్చ కార్యక్రమం



**రాయికల్ పట్టణం, నవంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
బాల్య వివాహ రహిత జిల్లా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అలియానాయక్ తాండా గ్రామంలో ఒక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు.. అనంతరం గ్రామస్తులకు, బాల్య వివాహాలు, మహిళా సాధికారత మరియు సంబంధిత హెల్ప్‌లైన్ నంబర్‌ల గురించి సమాచారం అందించారు. ఈ కార్యక్రమం లో లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ శ్రీకన్య, అంగన్‌వాడీ టీచర్ విజయ, పంచాయతీ సెక్రటరీ అనూష, మహిళా సంఘాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారిగా సిర్నెని రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ



**కోరుట్ల, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండల పంచాయతీ అధికారిగా గ్రూప్ -02 ద్వారా నియమితులైన సిర్నెని రాజశేఖర్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను కోరుట్ల ఎంపీడీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## వల్లంపల్లి గ్రామంలో పర్యటించిన మేడిపల్లి ఎంపీడీఓ






**కోరుట్ల, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** ఇటీవల మేడిపల్లి మండలానికి నూతన ఎంపీడీఓగా నియామకమైన అంజుమా గురువారం వల్లంపల్లి గ్రామాన్ని సందర్శించారు. వల్లంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ రికార్డులను పరిశిలించి, గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీ, పాఠశాలలు, లైబ్రరీ, అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, శానిటేషన్ పనులను పరిశీలించి, అభినందించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎంపీఓ నీరజ, వల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్యంపై భౌతిక దాడి దురదృష్టకరం

### తీవ్రంగా ఖండించిన 'కోరుట్ల ట్రస్మా'





**కోరుట్ల, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** వరంగల్‌లో కొంతమంది విద్యార్థి సంఘ సభ్యులు ఒక పాఠశాల యాజమాన్యంపై శారీరక దాడికి పాల్పడ్డ సంఘటనను కోరుట్ల ట్రస్మా నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కోరుట్ల ట్రస్మా అధ్యక్షుడు ఎంఏ భారీ, సెక్రటరీ గుజ్జేటి వెంకటేష్ లు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు.
పాఠశాలలు విద్య, శాంతి, క్రమశిక్షణకు నిలయాలని, ఇలాంటి చర్యలు విద్యా వాతావరణాన్ని భంగపరుస్తాయన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నాయకులు సంయమనంతో, సత్సంబంధాలను కలిగి వుండాలని కోరారు. బాధిత పాఠశాల యాజమాన్యానికి కోరుట్ల ట్రస్మా తరపున పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో వివిధ స్కూల్స్ కరస్పాండెంట్స్ ఎం.ఏ. బారి, గుజ్జేటి వెంకటేశ్, దీపక్, బండి మహాదేవ్, తుమ్మనపెల్లి సత్యనారాయణ, బాలాజీ దామోదర్, చౌకి రమేశ్, టి.వెంకట సిద్ధార్థ, కుడేల రాజేంద్రప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కట్కాపూర్ లో బాల్యవివాహా రహిత జిల్లాగా ఏర్పాటు చేయాలి

### స్పెషల్ ఆఫీసర్ రాఘవులు



**రాయికల్ పట్టణం,నవంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**బాల్య వివాహ రహిత జిల్లా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో ఒక చర్చా కార్యక్రమం జరిగింది అనంతరం గ్రామస్తులకు బాల్య వివాహాలు, మహిళా సాధికారత మరియు సంబంధిత హెల్ప్‌లైన్ నంబర్‌ల గురించి సమాచారం అందించారు ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ అశ్విని, స్పెషల్ ఆఫీసర్ రాఘవులు, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, మాజీ సర్పంచ్ ముద్దసాని రాజమౌళి, కారోబార్ లక్ష్మణ్ , ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, అంగన్వాడి టీచర్లు నాగరత్న ,రాధా సంధ్యారాణి, ఆశా కార్యకర్త గంగవ్వ, మహిళా సంఘాల సభ్యులు సుజాత, భాగ్యలక్ష్మి , ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేటలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు



**రాయికల్ పట్టణం, నవంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థి, విద్యార్థినీలకు అక్రమ దత్తత, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మ్యాకల దివ్య మాట్లాడుతూ అమ్మాయిలు 18 సంవత్సరాలు వచ్చాక మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల వారికి పుట్టే పిల్లల్లో జన్యు పరమైన సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు. బాలికలకు యుక్త వయస్సు వచ్చిన వెంటనే వివాహాలు చేసి తల్లిదండ్రులు చేతులు దులుపుకుంటున్నట్లు తెలిపారు. అలా చేయడం వల్ల భవిష్యత్‌లో వారు అనేక కుటుంబ సమస్యలతో పాటు ఆరోగ్య, మానసిక సమస్యలను ఎదుర్కొంటారన్నారుబాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు పిల్లల దత్తత చాలా సులభం అని, ప్రభుత్వమే ఆ అవకాశం కల్పించినందున ప్రతి ఒక్కరు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దత్తత తీసుకోవాలని, అవిధంగా చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వేణుగోపాల్, అంగన్వాడీ టీచర్ లు యూసుఫా బేగం, అన్నపూర్ణ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098- ఆరుట్ల రజిత, పి. భూమేష్ ఎన్ జి ఓ, బి నాగేంద్రప్రసాద్, విఓఏ లు మోరపు విజయ, చల్ల నవత, మహిళలు, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ సందర్శన





**రాయికల్ పట్టణం,నవంబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మేడిపల్లిని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణసార్ అకాడమిక్ ఇన్స్పెక్షన్లో భాగంగా సందర్శించడం జరిగింది నోడల్ ఆఫీసర్ విద్యార్థులు మరియు ఉపన్యాసకులకు కొన్ని సూచనలు చేయడం జరిగింది విద్యార్థుల అందరి చేత వార్షిక పరీక్షల ఫీజు చెల్లించే విధంగా చూడాలని చెప్పడం జరిగింది దాని తోపాటు సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను వార్షిక పరీక్షకు సన్నద్ధం చేసే విధంగా తగిన సూచనలు ఇవ్వడం జరిగింది దీనిలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు మరియు అధ్యాపకులు రాంబాబు సాయి కృష్ణ లక్ష్మణ్ ప్రసాద్ రాజు అనీష్ రాజశేఖర్ అరుణ్ నాగేశ్వరి లు పాల్గొన్నారు

## కల్లూరు గ్రామంలో మెడికవర్ ఉచిత మెగా వైద్య శిబిరం




**కోరుట్ల, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో గ్రామస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 02- డి ఎకో పరీక్షలు చేపట్టి, రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ..ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మాజి సర్పంచ్ వనతడుపుల అంజయ్య, కార్యదర్శి సరిత, పి.నారాయణ, పి.నర్సయ్య, జి. కిషన్, ఎస్.మల్లయ్య గ్రామ సభ్యులు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ, కోఆర్డినేటర్ శ్రీకాంత్, జబ్బార్, వొల్లాల రాజక్క, గోనె అమ్మాయి తదితరులు పాల్గొన్నారు.


# చెట్టును ఢీకొట్టిన కారు: ఇద్దరుమృతి



హన్మకొండ,**నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)** ):కారు చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు శివారులో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక పల్లికి చెందిన పార్శ సంపత్, హనుమకొండ జిల్లా పరకాల మండలానికి చెందిన బొంపల్లి కిషన్, వెంకటేశ్ , ఆత్మకూరుకు చెందిన చింతపట్ల మురళీకృష్ణలు కలిసి కారులో పరకాల నుంచి హనుమకొండ వైపు వెళు_న్నారు. అర్ధరాత్రి సమయంలో కొత్తగట్టు శివారులో కారు అతివేగంగా వెళ్తూ రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పార్శ సంపత్, బొంపల్లి కిషన్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన మురళీకృష్ణ, వెంకటేష్‌లను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి, మృతదేహాలను మార్చురీకి తరలించారు.

## చెత్తను పారవేస్తే కఠిన చర్యలు తప్పవు : జోగుపేట మున్సిపల్ కమిషనర్

**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణంలో గల పోసానిపేట్ గ్రామానికి వెళుతుండగా రిక్షా కాలనీ మార్గమధ్యంలో డంపింగ్ యార్డ్ ఉన్నందున జోగిపేట పట్టణంలో గల వివిధ రకాలుగా డంపింగ్ యార్డ్ లో చెత్తను పారవేయకుండా రోడ్ల పక్కల ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేయడంతో ఆ పారవేసినటువంటి చెత్త కుళ్ళిపోయి దుర్వాసన వెదజల్లడం అక్కడ ప్రయాణిస్తున్నటువంటి ప్రజలకు జోగుపేట హై స్కూల్ నుంచి రిక్షా కాలనీ దాటేవరకు మూతికి బట్ట కట్టుకొని పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కావున మున్సిపల్ కమిషనర్ గారు మీ వీధులకు మున్సిపల్ ఆఫీస్ కు సంబంధించిన తడి చెత్త పొడి చెత్తకు సంబంధించిన వెహికల్స్ రావడం జరుగుతుంది ఆ వెహికల్స్ వచ్చినప్పుడు మన బాధ్యతగా చెత్తను ఆ వెహికల్ లో వేసినప్పుడు యధావిధిగా సిబ్బంది మనం వేసినటువంటి చెత్తను డంప్



యాడికి తీసుకెళ్లి శుభ్రంగాఒకచోట వేయడం జరుగుతుంది కావున జోగిపేట పట్టణ ప్రజలకు కమిషనర్ గారి ఆదేశాలు ఎవరైనా టూ వీలర్ మీద కానీ ఫోర్ వీలర్ మీద కానీ ఎవరి ఇష్టానుసారంగా తీసుకెళ్లి చెత్తను పారవేస్తే మా సిబ్బంది దృష్టికి వస్తే అది తీసుకెళ్లినటువంటి యజమాని అక్కడికి వెళ్లినటువంటి వెహికల్ పైన జరిమానా విధించడం జరుగుతుందని కమిషనర్ గారు తెలపడంతో పట్టణ ప్రజలు జాగ్రత్తగా చెత్తను వేయడంలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులకు సహకరిస్తూ చెత్తను



వేయడంలో మన బాధ్యతగా వహిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజల మధ్యన అధికారుల మధ్యన మంచి సత్సంబంధాలు ఉంచుకొని కలిసిమెలిసిగా ఉండేలా మనకు తెలిసిన విషయాన్ని తెలియని వాళ్లకు తెలియపరిచే విధంగా మనం అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు మనం చేసినటువంటి పనిని విలువ ప్రాధాన్యత ఉంటుందని ఈ విధంగా అధికారులు చెప్పినటువంటి విధానాలను పాటిస్తూ ఎవర్నీ ఇబ్బంది పెట్టకుండా అధికారులకు సహకరిస్తారని అధికారులు కోరుకుంటున్నారు

## సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సంజయ్ కు వినతి పత్రం అందజేత



**కోరుట్ల, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణం హాజీపురా ప్రాంతంలోని ఏపీజే అబ్దుల్ కలాం రోడ్, హనుమాన్ మందిర్ మస్జిద్ ఏ అలీ ప్రాతంలోకి వెళ్ళే మార్గంలో శాశ్వత సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు రెండవ వార్డు హాజీపుర కాలనీకి చెందిన ప్రజలు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రాంతంలోని ఏపీజి అబ్దుల్ కలాం రోడ్ కు ఎన్నో సంవత్సరాలుగా సిసి రోడ్డు లేనందున ఆ ప్రాంతంలో నుంచి వెళ్ళే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ రహదారి ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, రోగులు అత్యవసర సేవలకు సంబంధించిన రాకపోకలు జరుగుతున్నాయని, వర్షాకాలంలో ఈ రహదారి పూర్తిగా బురదమయమై ప్రమాదాలకు దారితీస్తోందని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా సరిగా చేరలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. యుఐడిఎఫ్ పథకం ద్వారా కోరుట్ల మున్సిపాలిటీకి గణనీయమైన 18 కోట్లు 70 లక్షల నిధులు మంజూరు కావడంతో మా ప్రాంత ప్రజల్లో కొత్త ఆశ కలిగించిందని, కాబట్టి, మా ప్రాంత హాజీపురా ప్రాంతంలోని ఏపీజీ అబ్దుల్ కలాం రోడ్డు అత్యవసర ప్రాధాన్యతతో శాశ్వత సీసీ రోడ్డుగా చర్యలు తీసుకోవాలని కోరారు. 02,వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వాషిక్ రహమాన్, ఎండీ మసూద్ ఆలీ, ఎండీ తహసీర్, ఆలీ మస్జీద్ సదర్ యూసుఫ్, అశ్రఫ్, నవీద్, బాబా, ఇలియాజ్, మౌలానా, ఉస్మాన్, హాజీపూర ప్రజలతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించలి.

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**
గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ తల్లిదండ్రుల వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లు రాకుల్ రాజ్ తల్లిదండ్రులను అగౌరవ పరిస్తే చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, మెదక్ సిడిపిఓ స్వరూప, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సజావుగా ధాన్యం కొనుగోలు జరగాలి

**అదనపు కలెక్టర్ నగేష్**





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఈరోజు జిల్లా పరిధిలోని కౌడిపల్లి మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందో లేదో స్వయంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కింద ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని, తేమ శాతం నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ఎలాంటి భయాందోళన లేకుండా కొనుగోలు కేంద్రాలకు తేవాలని ఆయన కోరారు.అలాగే ధాన్యం తూకాలు సక్రమంగా జరుగుతున్నాయా, గోదాముల్లో నిల్వ సదుపాయాలు ఉన్నాయా, గన్ని బ్యాగ్ లు సమృద్ధిగా ఉన్నాయా వంటి అంశాలను ఆయన పరిశీలించారు. అధికారులు రైతులకు సకాలంలో చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ, సివిల్ సప్లైస్, మార్కెటింగ్ శాఖ అధికారులలో పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం లో

# కల్తీ కల్లు విక్రయాలు జోరుగా



**మెదక్ జిల్లా ఆందోల్ ప్రతినిధి నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం లో మత్తు పానీయాలు విక్రయిస్తూ సంపాదనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వైనం ఇది మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం కల్తీ కళ్ళు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి స్వచ్ఛమైన కలులకు బదులు ప్రాణాంతకమైన మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రిమ కల్లులను తయారు చేస్తున్నారని విమర్శలు వస్తున్నప్పటికీ ధనవర్జన లక్ష్యంగా కొందరు వ్యాపారులు కల్తీ కళ్ళు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు గీతా కార్మికులకు శిక్షణ లేకుండా లైసెన్సులు ఇవ్వడం వల్ల నిజమైన కార్మికులకు నిజమైన కార్మికులకు అన్యాయం జరుగుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి మండలంలోని జిల్లా కేంద్రంలో పలు మండల కేంద్రాలలో అదేవిధంగా ఆందోల్ నియోజకవర్గ కేంద్రంలో పలు గ్రామాలలో కల్తీ కళ్ళు జోరుగా విక్రయాలు సాగుతున్నాయని స్వచ్ఛమైన కల్లులకు బదులుగా చెట్ల నుండి తీసిన కొద్దిపాటి కళ్ళు కృత్రిమ ప్రాణాత్మక మత్తు పదార్థాలను కలుపుతూ గ్రామీణ ప్రాంతాలకు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయగా తగు చర్యలు తీసుకోవడంలో గ్రామాల పూర్తిగా విఫలమయ్యారు పలు గ్రామాల ప్రజలు అనేక రకాలుగా ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం వారికి ఈ కల్తీ మాఫియా వద్దనుండి ముడుపులు ముట్టడంతో వారు కనీసం ఈ కల్తీ మాఫియా విక్రయిస్తున్న విక్రయ దారుల వద్ద కానీ ప్రజలు చేసిన ఫిర్యాదుల దృష్టిలో పెట్టుకొని కానీ కనీసం ఎలాంటి చర్యలు తీసుకోకుండా పూర్తిగా ప్రజలు ఏమైపోతే ఏముంది మాకు రావాల్సిన మాటలు మాకు వస్తున్నాయి అనే ఒక దృఢ సంకల్పంతోని అధికారులు అధికారుల అండదండలతోని ఇలా కల్తీ కళ్ళు విక్రయ ధార్లకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తూ వాళ్లకు పూర్తి మద్దతుగా ప్రకటిస్తూ ప్రజల ప్రాణాలకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మొండి నిర్లక్ష్య వైఖరితో వివరిస్తున్న అధికారులను వెంటనే తగు చర్యలు తీసుకొని లైసెన్సులు లేనటువంటి కళ్ళు దుకాణాలను వెంటనే మూసివేయాలని కొన్ని కొన్ని డిపోలలో మత్తు పాదార్థాలను విక్రయిస్తూ కల్తీ కల్లులు తయారు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేసే విధంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు

# పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదు

## తంగిరాల సౌమ్య - ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం తీసుకున్న నూతన మార్గం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (%ఔఔ%) విధానం ప్రజల ప్రయోజనాల కోసం చేపట్టినదేనని, దీన్ని లి'ప్రైవేటీకరణ'లిగా వక్రీకరించడం తప్పుడు ప్రచారం అని నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. నందిగామలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ప్రతిపక్షం ఈ అంశంపై చేస్తున్న ఆరోపణలు "అజ్ఞానం, బాధ్యతారాహిత్యం, రాజకీయ స్వార్థం" తప్ప మరేమీ కావని పేర్కొన్నారు.

**"పీపీపీ ప్రజల భాగస్వామ్యమే"**

"పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదు. ఇది ప్రజల భాగస్వామ్యం తో, వేగవంతమైన అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం తీసుకున్న దూరదృష్టి గల నిర్ణయం. గత వైసిపి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన వైద్య కళాశాలలను ఇప్పుడు సమయానికి పూర్తి చేసి, పేదలకు ఉచిత వైద్యం, విద్య అందించడమే లక్ష్యం," అని ఆమె చెప్పారు.
ప్రజలకు లభించే ప్రధాన ప్రయోజనాలు
సౌమ్య వివరించినట్లుగా, పీపీపీ విధానంలో కింది ప్రయోజనాలు లభిస్తాయి:
కళాశాలల యాజమాన్యం 100% ప్రభుత్వానిదే. ప్రైవేట్ భాగస్వాములు కేవలం 33 సంవత్సరాలపాటు నిర్వహణ బాధ్యత మాత్రమే చేపడతారు. ఒక్క అంగుళం భూమి కూడా అమ్మబడదని స్పష్టం చేశారు.
మొత్తం సీట్లలో 50% కన్వీనర్ కోటా కింద పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్య లభిస్తుంది.
ఆసుపత్రులలో 70% పడకలు డా.ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు ఉచిత చికిత్స కోసం కేటాయిస్తారు.
నిర్మాణాలు వేగవంతంగా పూర్తవడంతో ఆధునిక మౌలిక వసతులు సమయానికి అందుబాటులోకి వస్తాయి.
మెడికల్ కాలేజీలతో పాటు నర్సింగ్, పారామెడికల్ రంగాల్లో వేలాది ఉద్యోగాలు స్థానిక యువతకు లభిస్తాయి.

**"గత వైఫల్యాలే కారణం"**

"ఈరోజు పీపీపీని వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షమే, 17 కొత్త మెడికల్ కాలేజీల కోసం కేటాయించిన ?8,480 కోట్లలో కేవలం ?1,550 కోట్లు మాత్రమే ఖర్చు చేసి మిగతా నిధులను మళ్లించింది. ఆ వేగంతో వెళితే కళాశాలలు పూర్తవ్వడానికి 23 సంవత్సరాలు పట్టేది," అని ఆమె విమర్శించారు.
అలాగే, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్' ద్వారా ప్రభుత్వ సీట్ల ఫీజులను ?12 లక్షల నుండి ?20 లక్షల వరకు పెంచి, పేద విద్యార్థులను ప్రభుత్వ విద్యకు దూరం చేసిందని ఆమె ఆరోపించారు.

**"ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం"**

"ప్రజా ప్రయోజనాల ముందు రాజకీయ స్వార్థం నిలబడదు. పీపీపీ అనేది పారదర్శకత, సమర్థత, వేగం కలిగిన విధానం. ప్రజల భాగస్వామ్యంతో 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' సాధ్యమవుతుంది," అని తంగిరాల సౌమ్య తెలిపారు.

# పెద్దరికం ఎన్నటికీ చిన్నబోకూడదు : కలెక్టర్ లక్ష్మీశ

## వయోవృద్ధుల సంక్షేమ చట్ట స్ఫూర్తి ట్రైబ్యునల్ ఉత్తర్వుల్లో ప్రతిఫలించాలి



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దరికం ఎన్నటికీ చిన్నబోకూడదని, వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయత చూపాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ చట్ట స్ఫూర్తి ట్రైబ్యునల్ ఉత్తర్వుల్లో స్పష్టంగా ప్రతిఫలించాలని సూచించారు.
ఇప్పటివరకు జిల్లాలో నమోదైన 433 క్లెయిమ్‌లలో 395 క్లెయిమ్‌లను పరిష్కరించామని, మిగిలిన వాటిని త్వరితగతిన తీర్చివేయడానికి చర్యలు చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. "ప్రతిఒక్కరూ ఏదో ఒకరోజు వృద్ధాప్యానికి చేరుతారు. ఈ రోజు మన తల్లిదండ్రులను ఎంత ప్రేమతోచూసుకుంటామో, రేపు మన పిల్లలు కూడా మనల్ని అలాగేచూసుకుంటారు.

**వయోవృద్ధులకు ప్రేమ పంచడం మానవతా ధర్మం"**
**-కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**


వయోవృద్ధుల సంక్షేమం విషయంలో రెవెన్యూ, పోలీస్, వయోవృద్ధుల సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఎవరు వృద్ధులపై అన్యాయం చేసినా చట్టం వారిని క్షమించదని హెచ్చరించారు.
ప్రతి గ్రామంలో లాఫింగ్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి
వయోవృద్ధుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రతి గ్రామంలో లాఫింగ్ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో నెలకు ఒకసారి సీనియర్ సిటిజన్లతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. డివిజన్, జిల్లాస్థాయిలో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



వయోవృద్ధుల అనుభవాలను చిన్నారులకు పంచి వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు 'జెన్ ఆల్ఫా ప్రాజెక్టు'ను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని తొలుత గురుకుల పాఠశాలల్లో ప్రారంభించాలని ఆయన వెల్లడించారు.
సమావేశంలో డీసీపీ కేజీవీ సరిత, డీఆర్‌వో ఎం.లక్ష్మీనర సింహం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.కామరాజు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా.ఎం. సుహాసిని, ఉమ్మడి కృష్ణా సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ కార్యదర్శి ఎం. వెంకటేశ్వరరావు, సభ్యులు ఎన్. కామేశ్వరి, రామిరెడ్డి వెంకటేశ్వరరావు, ఎన్. బాలాజీ తదితరులు పాల్గొన్నారు. వర్చువల్‌గా నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి హాజరయ్యారు.

# విస్తృత తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి : జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

## ప్రజా భద్రత విషయంలో రాజీ ఉండదు -క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్14 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, క్షేత్రస్థాయి అధికారులు విస్తృత తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ తప్పని సరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, పండుగల సమయంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు, రక్షణ చర్యలు, ప్రజా సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. పెట్రోలు బంకులు, థియేటర్లు వంటి ప్రజా ప్రదేశాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించి ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు. లోపాలు ఉన్న చోట నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని సరిదిద్దుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజల భద్రత విషయంలో రాజీకి తావులేదని స్పష్టం చేసిన కలెక్టర్, అగ్ని మాపక వ్యవస్థలు తప్పనిసరిగా ప్రమాణాల ప్రకారం ఉండాలని పేర్కొన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలే పెద్ద ప్రమాదాలను నివారించగలవని గుర్తుచేస్తూ, ప్రతిచోట తనిఖీలు పకడ్బందీగా జరిపి నివేదికలు పంపాలని సూచించారు. అలాగే తాగునీటి సరఫరా వ్యవస్థలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, స్టోరేజ్ ట్యాంకులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాల విషయంలో కూడా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డీఆర్‌వో ఎం. లక్ష్మీనరసింహం, ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె. మాధురి, అలాగే అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు బ్యాంక్ రాజకీయాలతో ప్రమాదం !

**నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**
భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్ది అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్.



ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్‌- ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.

# ఉగ్రకుట్రకు కేరాఫ్ అల్ ఫలాహ్ వర్సిటీ





## విధ్వంస రచనకు రూమ్ నంబర్ 17
## ఇక్కడి నుంచే ముష్కరుల పథకరచన


న్యూఢిల్లీ, **నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**
ఢిల్లీ బాంబు పేలుడుఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. దర్యాప్తు అధికారులు వర్సిటీకి చేరుకొని ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు బయటపడ్డట్లు తెలుస్తోంది.మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబర్ భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ భవనంలోని 13వ నంబర్ గది కీలకంగా మారింది. ముజమ్మిల్‌కి చెందిన ఈ గది వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కు రహస్య సమావేశ కేంద్రంగా పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ, సమీప రాష్ట్రాల్లో పేలుళ్లకు ఈ గది నుంచే కుట్ర చేసినట్లు తేలింది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ వేసినట్లుగా సమాచారం. ఈ గదిలో సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు కొన్ని కెమికల్స్‌తోపాటూ పెన్‌డ్రైవ్‌లు, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.మొత్తం 32 వాహనాల్లో పేలుడు పదార్థాలను నింపాలని అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 8 మంది అనుమానితులు సుమారు నాలుగు లొకేషన్లలో పేలుడుకు పాల్పడాలని భావించినట్లు తెలుస్తున్నది. పేలుడు పదార్థాలను కొనుగోలు చేసేందుకు వైట్‌కాలర్ డాక్టర్లు సుమారు 26 లక్షల నిధి సేకరించినట్లు తెలుస్తున్నది. అనుమానితులు డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఆ డబ్బును పోగు చేశారు. అయితే ఆపరేషన్స్ నిర్వహించేందుకు ఆ డబ్బును డాక్టర్ ఉమర్ వాడినట్లు తెలుస్తున్నది. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్, ఎర్రకోట పేలుడు ఘటనల్లో తీగ లాగే కొద్దీ భారీ ఉగ్ర కుట్ర బయటపడుతోంది. వీరు దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో దాడులకు పన్నాగం పన్నినట్లు తెలిసింది. ఇందుకోసం 8 మంది సూసైడ్ బాంబర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ డైరీల్లో భారీ ఉగ్ర ఎ÷-లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ఎ÷-లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇక, ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఆ డైరీల్లో 25 మంది వ్యక్తుల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌కు చెందిన వారని గుర్తించారు. దీంతోపాటు నవంబరు 8 నుంచి 12 వరకు తేదీలను ప్రస్తావించినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ఎ÷-లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఈ ఉగ్ర కుట్రను అమలుచేసే బాధ్యతను ప్రధానంగా ఉమర్‌కు అప్పగించినట్లు సమాచారం. ఇందుకోసం నిందితులు దాదాపు రూ.20 లక్షల వరకు నిధులు సేకరించి ఆ మొత్తాన్ని ఉమర్‌కు ఇచ్చినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఈ డబ్బును వినియోగించి 20 క్వింటాళ్లకు పైగా ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను గురుగ్రామ్, నూహ్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. ఈ పదార్థాలను వినియోగించి వారు ఐఈడీ బాంబులను తయారుచేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే, వీరి కుట్రలను పోలీసులు భగ్నం చేశారని దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి.

# దేశవ్యాప్తంగా ఉల్లి రైతులకు కన్నీరు
### కొనుగోలు ధరలు పెరిగినా గిట్టుబాటు మృగ్యం
### మార్కెటింగ్ సౌకర్యం లేక ఆందోళన



న్యూఢిల్లీ, **నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**దేశవ్యాప్తంగా ఉల్లి పంట పండించిన అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు, కొనడానికి అధికధరలు వెచ్చించి ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు.ఎపిలో కర్నూలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం హడావిడి చేసినా రైతులకు ఒరిగిందేమీ లేదు. చాలా చోట్ల రైతులు ఉల్లి పంటను మార్కెట్‌కు తీసుకెళ్లితే రవాణా ఖర్చులు కూడా రావడం లేదని, పొలాల్లోనే వాటిని వదిలేస్తున్నారు. కొన్ని మాసాల నుంచే అక్కడి రైతులు మద్దతు ధర కోసం వివిధ రూపాల్లో పోరాడుతూనేవుంది. హైదరాబాద్ లాంటి పట్టణాల్లో కిలో ఉల్లి మాత్రం 30కి పైనే అమ్ముతున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఇప్పటికే పాత ఉల్లి పంట నిల్వలు ఉండగా..ఇప్పుడు కొత్త పంట కూడా మార్కెట్‌లోకి రావడం, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలకు ఎగుమతులు నిలిపివేయడం వంటి కారణాల మూలాన ధరలు అమాంతం పడిపోయాయి. మంగళవారం కిలో రూ.2కు పడిపోయిన ధరలు బుధవారం రూ.1 కంటే దిగువకు పడిపోయాయి. కనీసం రవాణా ఛార్జీలు కూడా దక్కకపోవడంతో రైతు మార్కెట్‌లోనే కంటతడి పెడుతున్నారు. ఉల్లి ప్రధాన మార్కెట్లలో ఒక్కటైన మధ్యప్రదేశ్‌లోని మాల్వా ప్రాంతంలో మంగళవారం కిలో ఉల్లి ధర రూ.2గా ఉంది. బుధవారం మరో ప్రధానమార్కెట్ అయిన మంద్‌సౌర్‌లో కిలో ఉల్లి ధర రూ.1కి, అంతకంటే దిగువకు పడిపోయింది. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. మాల్వాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక రాజస్థాన్‌లోని అల్వార్‌లోనూ ఉల్లి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అక్కడ కూడా కిలో ఉల్లి రూ.1 నుంచి రూ.5 మధ్యనే పలుకుతోంది. నాణ్యత మరీ అధికంగా ఉంటే కిలో రూ.8 చొప్పున కొంటున్నారు. ఇక ఆసియాలోనే అతిపెద్ద ఉల్లి పాయల మార్కెట్‌గా పేరొందిన మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలోనూ ఉల్లి రైతు గోడు అంతాఇంత కాదు.÷రిత్త, పాత ఉల్లిపాయల నిల్వలు ఒకేసారి మార్కెట్‌లోకి వచ్చిన నేపథ్యంలోనే ఉల్లి పాయల ధరలు పడిపోయినట్లు ప్రకటించి రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని బిజెపి నేతృత్వ డబుల్ ఇంజిన్ సర్కార్లు చేతులు దులిపేసుకుంటున్నాయి. అన్నదాతలకు కనీస మద్దతు కూడా ఇవ్వకుండా పరిహాసమాడు తున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఉల్లి పంటకు మద్దతు ధర కల్పించి..ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసినా..డబుల్ ఇంజిన్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరి స్తోంది. దాదాపు ఆరు నెలలుగా తమ ఉత్పత్తులను నిల్వ చేసినప్పటికీ.. సరైన ధర లభించడం లేదని, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. వెల్లుల్లి ధరలు కూడా భారీ స్థాయిలో పడిపోవడంతో అక్కడి రైతన్నలు ఆక్రందనకు గురౌతున్నారు. వాతావరణ పరిస్థితులు, నిల్వ చేయడానికి అవసరమైన గోడౌన్లు లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం వెరసి ఉల్లి పంట సాగు చేసే రైతన్నలను సంక్షోభంలోకి నెట్టేశాయని మహారాష్ట్ర స్టేట్ ఆనియన్ ప్రొడ్యూసర్స్ ఫార్మర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ డిఘోలే అన్నారు. సంక్షోభ నివారణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రత్లాం వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లి ధర కేవలం రూ.600గా ఉంది. పొలం నుంచి మార్కెట్‌కు ఉల్లిని తరలించడానికి రవాణాకు అయిన ఖర్చు కూడా రావడం లేదని నగ్రా గ్రామానికి చెందిన ఓ అన్నదాత వాపోయాడు. '30 క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్‌కు తరలించేందుకు రూ.2 వేలు అయ్యింది. మార్కెట్‌లో అమ్మగా క్వింటాల్‌కు రూ.250లే వచ్చాయి. తీవ్రంగా నష్టపోయాం' అని దుంఖం నిండిన కళ్లతో ఆ రైతు అన్నారు.


## కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున



**నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున క్రిమినల్ కేసును ఉపసంహరించుకున్నారు. మంత్రి తనకు, తన కుటుంబానికి క్షమాపణలు చెప్పినందున, ఆమెపై దాఖలు చేసిన పరువునష్టం దావాను ఉపసంహరించుకుంటున్నట్లు నాగార్జున తెలిపారు.గతంలో నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ నిన్న సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. నాగార్జునను, ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కానీ, వారి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించాలని కానీ తన ఉద్దేశం కాదని ఆమె పేర్కొన్నారు. నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అందుకు చింతిస్తున్నానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని ఆమె తెలిపారు.

## ఏపీలోని అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం ..

**నవంబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ మేరకు "భవనాల నియంత్రణ, శిక్షా విధాన నియమాలు 2025 (బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ - 2025)" పథకాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జీవో నంబర్ 225ను జారీ చేశారు.ఈ కొత్త పథకం ప్రకారం, 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య కాలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. ఇందుకోసం భవన యజమానులు 120 రోజుల గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా %ఞఞ.ఎజూం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. దరఖాస్తుతో పాటు భవన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫోటోలు, నిర్మాణ ప్లాన్, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికేట్, అఫిడవిట్ వంటి పత్రాలను జతచేయాలి.




నివాస, వాణిజ్య, సంస్థాగత, పారిశ్రామిక భవనాలకు వేర్వేరుగా పెనాల్టీ ఛార్జీలను ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రుసుము చెల్లించి తమ నిర్మాణాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. 1997 సంవత్సరానికి ముందు నిర్మించిన భవనాలకు పెనాల్టీలో 25శాతం రాయితీ కల్పించారు. అదేవిధంగా, మురికివాడల్లో (స్లమ్ ప్రాంతాలు) ఉన్న ఇళ్లకు రుసుములో 50శాతం భారీ తగ్గింపు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

అయితే, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు, పార్కులు వంటి ప్రదేశాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలకు ఈ %బీూ% పథకం వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. వివాదాస్పద భూముల్లో ఉన్న కట్టడాలకు కూడా క్రమబద్ధీకరణ వర్తించదు. ఈ పథకం ద్వారా వసూలైన నిధులను పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగిస్తారు. ముఖ్యంగా అన్న క్యాంటీన్లు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, చెరువుల పరిరక్షణ వంటి పనులకు ఈ నిధులను కేటాయించనున్నారు. ఈ అవకాశం కేవలం ఒక్కసారి మాత్రమేనని, అర్హులైన వారందరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్ కుమార్ సూచించారు.